f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
17-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 197
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, గురువారం, తిథి : పాడ్యమి సా.05.35 వరకు, నక్షత్రం: మఖ, సా:07.58 వరకు, వర్జ్యం: తె.04.58-06.46 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.14-11.04 వరకు, రాహుకాలం: మ.01.54-03.28 వరకు



## వాజ్‌పేయ్‌కు నేతల ఘన నివాళి

సదైవ అటల్ వద్ద శ్రద్ధాంజలి

రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ నివాళి

**న్యూఢిల్లీ, ఆగస్టు 16 :** దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ ఐదో వర్ధంతి సందర్భంగా ప్రముఖులు ఘన నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్,స్పీకర్ ఓం బిర్లా పలువురు ప్రముఖులు మాజీ ప్రధానికి పుష్పాంజలి ఘటించి స్మరించుకున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు నివాళులు అర్పించారు. ఢిల్లీలోని వాజ్‌పేయీ స్మారకం 'సదైవ్ అటల్'కు తరలివెళ్లి.. ఆ మహానేత

..మిగతా 2లో



## చంద్రయాన్-3 మిషన్ విజయవంతం

మరో కీలక ఘట్టంలో చంద్రయాన్

చంద్రుడి ఆర్బిట్‌లోకి ప్రవేశించిన మాడ్యూల్

**బెంగళూరు, ఆగస్టు 16 :** ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్3 ప్రాజెక్టు మరో కీలక ఘట్టాన్ని పూర్తి చేసుకుంది. బుధవారంమరోసారి ఫైరిగ్‌ను విజయవంతంగా చేయడం ద్వారా.. చంద్రయాన్3ను 153 బై 163 కిలోమీటర్ల ఆర్బిట్‌లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. అంటే దీని ద్వారా చంద్రుడి చుట్టూ ప్రదక్షిణలు, అదే

..మిగతా 2లో



# డబుల్ ఇళ్ల పంపిణీకి రంగం సిద్ధం

నగర వ్యాప్తంగా 70వేల ఇళ్ల పంపిణీ

ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశం

దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ దాదాపు పూర్తి

వారం రోజుల్లో తొలి విడుత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ

అధికారులు, మంత్రులతో సమీక్షించిన మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్):**

పేద ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి మంత్రి కేటీఆర్ తీపికబురు చెప్పారు. వారంలో తొలివిడత డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ పూర్తి చేయాలంటూ అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ బుధవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారంరోజుల్లో తొలివిడత ఇండ్ల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ పక్రియ దాదాపు పూర్తి కావచ్చిందని కేటీఆర్ తెలిపారు. 70 వేల ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అధికారుల తెలిపారని.. 70 వేల ఇండ్లను 5 లేదా 6 దశల్లో వేగంగా అందిస్తామన్నారు. వచ్చే వారంలోనే తొలి దశ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పక్రియ ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఈ సమావేశానికి నగర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా

..మిగతా 2లో

## వరంగల్ జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం



ఆటోను ఢీకొన్న లారీ.. ఐదుగురు కూలీల మృతి

లారీ డ్రైవర్ తాగి ఉన్నట్లు గుర్తించిన స్థానికులు

2



## గ్రూప్-1 ప్రిలిమ్స్ 'లీకేజీ'ని సీబీఐకి అప్పగించాలి

ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు

విచారణకు స్వీకరించిన సీజే ధర్మాసనం

**హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్):** గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్న పత్రం లీకేజీ దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించాలని కోరుతూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. పిల్‌పై అభ్యంతరాలను పక్కకు పెట్టి, పిటిషన్‌కు నంబర్ ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ వినోద్‌కుమార్ ధర్మాసనం బుధవారం రిజిస్ట్రీని ఆదేశించింది. ఫైలింగ్ నంబర్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, టీఎస్పీఎస్సీ చైర్మన్, హైదరాబాద్ సీపీ, సీబీఐ డైరెక్టర్‌కు నోటీసులిచ్చింది. అలాగే

..మిగతా 2లో

## పేపర్ లీకేజీలో మరో ముగ్గురు అరెస్ట్

99కి చేరిన అరెస్ట్ కేసులు

2



వివరాలు.. 2లో

## విశ్వకర్మ పథకానికి కేబినెట్ ఓకే..

రూ.13వేల కోట్లతో 30 లక్షల మంది వృత్తివారికి రుణాలు

తొలిదశలో 18 సంప్రదాయ వృత్తులకు పథకం వర్తింపు

పీఎం ఈబస్ సేవా పథకానికి ఆమోదం

కేంద్ర కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

# మనది పేగుబంధం.. వారిది ఓటు బంధం

బీఆర్ఎస్ అంటే మన ఇంటి పార్టీ

సుపరిపాలన అంటే కేసీఆర్ చేసి చూపారు

బోధనల్‌లో ఎన్నికల శంఖారావం పూరించిన కవిత



**నిజామాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్):** బీఆర్ఎస్ అంటే మన ఇంటి పార్టీ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మనది పేగు బంధం.. వాళ్లది ఓటు బంధం అని వివరించారు. సీఎం కేసీఆర్ రైతుబాంధవుడని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎన్ఎస్ఎఫ్ మైదానంలో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ఎమ్మెల్యే షకీల్‌తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల శంఖారావం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. గులాబీ జెండా ఉత్సాహన్ని బోధన్ ప్రజలు మరోసారి చూపించారని వ్యాఖ్యానించారు. మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పార్టీ కార్యకర్తలకు ఆమె సూచించారు. తెలంగాణలో ప్రతి కులానికి ఆత్మగౌరవ భవనం నిర్మించుకున్నామన్నారు. బోధన్‌లో 10వేల మంది బీడీ కార్మికులకు పెన్షన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. బోధన్‌లో 152 చెరువులను బాగు చేసుకున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు ఐటీ హబ్ తీసుకొచ్చామని గుర్తు

..మిగతా 2లో

## సీఎం మెదక్ పర్యటన వాయిదా



19కి బదులు 23కు పర్యటన ఖరారు

2

## బీఆర్ఎస్‌లో మరో పార్టీ విలీనం



2



వివరాలు.. 2లో

## ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షబీభత్సం

హిమాచాల్, ఉత్తాఖండ్‌లో వర్షాలజోరు

కుంభవృష్టి, కొండచరియలు విరిగిపడటంతో

హిమాచల్‌లో 60మంది మృతి

## మంచిమాట

నిన్ను బాధ పెట్టిన సందర్భాల గురించి ఎక్కువగా ఆలోచించకు ఎందుకంటే కాలం అనేది ఒకటి ఉంది అది అన్నిటికీ తప్పకుండా సమాధానం చెప్పి తీరుతుంది.

శుభోదయం

## పిసిసి చీఫ్‌పై కేసులు



తాజాగా ఆదిలాబాద్‌లో మరో కేసు

తోణం క్షమాపణలు చెప్పాలన్న పోలీసులు

10

## బలహీన వర్గాలను అవమానిస్తే ఖబడ్దార్..



కాంట్రాక్టర్లు, రియల్టర్లు పార్టీ నుంచి పోండి

నాకు వ్యాపారాలు లేవు, గుట్టలు, కొండలు అమ్ముకోను అంటూ పరోక్ష విమర్శలు

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

10



10

## 27న ఖమ్మంకు అమిత్షా!

ఎన్నికల సమర భేరికి బీజేపీ సన్నద్ధం..

పలు నియోజకవర్గాలకు అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటనకు కసరత్తు

వేగంగా అమిత్షా బృందాల సర్వేలు

తొలిజాబితాలో కనీసం 35 నుంచి 40 మంది పేర్లు ప్రకటన

VIT®
Vellore Institute of Technology
(Deemed to be University under section 3 of UGC Act, 1956)

WELCOME TO THE
38TH ANNUAL CONVOCATION OF
VIT, VELLORE
18th AUGUST 2023 - FRIDAY
Time : 10.00 am

CHIEF GUEST



GENERAL (DR.) V. K. SINGH, PVSM, AVSM, YSM(RETD.)
Hon'ble Minister of State for Road Transport & Highways and Civil Aviation, Govt. of India

GUEST OF HONOUR
MR. SANJEEV JAIN
Global Head, Business Operations, Wipro Ltd.

DR. G. VISWANATHAN
Founder & Chancellor
will preside.

www.vit.ac.in

## చంద్రయాన్-3 మిషన్ విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

తిరగడం ఇక అయిపోయిందన్నమాట. సులభంగా చెప్పాలంటే చంద్రయాన్3 అనే యాత్ర పూర్తి చేసుకున్న ఘట్టంగా చెప్పుకోవచ్చు. ఆగస్ట్ 17వ తేదీన ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరు పడుతుందన్నమాట. ఇలా సెపరేట్ అయిన ల్యాండర్ మాడ్యూల్ ఆగస్ట్ 23వ తేదీన మెల్లగా ల్యాండ్ అయితే చంద్రయాన్3 మిషన్ విజయవంతం అయినట్టుగా భావిస్తారు. చంద్రయాన్3 153 బై 163 కిలోమీటర్ల ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టారు. ఇక్కడి నుంచి 100 కిలోమీటర్ల దూరం చేరేదాకా ప్రయాణించి అక్కడి నుంచి ల్యాండర్ జంప్ చేస్తుందన్నమాట. ఇస్రో శావేత్తల అంచనాల ప్రకారం ఆగస్ట్ 23వ తేదీన అది ల్యాండ్ అవుతుంది. అంటే సరిగ్గా ఇంకో వారమే ఉందన్నమాట.. ప్రయోగం విజయవంతమో కాదో తేలడానికి ఇదే కీలకం. క్షేమంగా ల్యాండ్ అయితే ప్రయోగం సక్సెస్ అయినట్లే.శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జూలై 14న చంద్రయాన్3ని విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ అంతరిక్ష నౌక ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ కానుంది. ఇప్పటికే అంతరిక్ష నౌక ఇటీవల చంద్రుడి దూరంలో మూడింట రెండు వంతుల దూరాన్ని కవర్ చేసింది. ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్ ల్యాండింగ్ అయితే చరిత్ర సృష్టించినట్లే. చంద్రుడిపై చంద్రయాన్3 సాఫ్ట్ ల్యాండింగ్‌ను నిర్ధారించడానికి వివిధ ఎలక్ట్రానిక్, మెకానికల్ సబ్‌సిస్టమ్‌లతో కూడిన నావిగేషన్ సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్‌లు ఉన్నాయి. వాటితో పాటుగా రోవర్‌ను సురక్షితంగా దించడానికి టూవే కమ్యూనికేషన్ సంబంధిత యాంటెనాలు, ఇతర ఆన్‌బోర్డ్ ఎలక్ట్రానిక్స్ యంత్రాంగాలు ఉన్నాయి. చంద్రయాన్ ప్రధాన లక్ష్యాలు మొదటగా సురక్షిత ల్యాండింగ్ చేయడం, చంద్రుడిపై రోవర్‌ను దించడం, ఇన్‌సిటు శాస్త్రీయ ప్రయోగాలు చేయడమే. చంద్రయాన్3 అభివృద్ధి దశ జనవరి 2020లో ప్రారంభమైంది. 2021లో ప్రయోగించాల్సి ఉంది. అయితే కోవిడ్19 మహమ్మారి కారణంగా మిషన్ కొంత కాలం వాయిదా పడుతూ వచ్చింది. 2019లో చంద్రయాన్2 చంద్రుని ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు, ప్రధాన మిషన్ విఫలమడంతో శాస్త్రవేత్తలు చంద్రయాన3కి శ్రీకారం చుట్టారు. చంద్రయాన్1 మిషన్ సమయంలో ఉపగ్రహం చంద్రుని చుట్టూ 3400 కంటే ఎక్కువ సార్లు తిరిగింది. ఆగష్టు 29, 2009న అంతరిక్ష నౌకతో కమ్యూనికేషన్ కోల్పోవడంతో మిషన్ ముగిసింది. తాజాగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ సోమనాథ్ గత వారం చంద్రయాన్ 3 పురోగతిపై విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థలు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం అంతా సవ్యంగా జరుగుతోందని, ఆగస్ట్ 23న చంద్రునిపై ల్యాండింగ్ చేసేందుకు వరకు వరుసగా కక్ష్య విన్యాసాలు చేస్తున్నామన్నారు.

## విశ్వకర్మ పథకానికి కేబినెట్ ఓకే..

న్యూఢిల్లీ, ఆగస్టు 16 : సంప్రదాయ వృత్తుల్లో నైపుణ్యం గల వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.13 వేల కోట్ల వ్యయంతో దాదాపు 30లక్షల మంది వృత్తి పనివారికి, వారి కుటుంబాలకు ప్రయోజనం కలిగించే పిఎం విశ్వకర్మ పథకానికి కేంద్ర మంత్రి వర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు రైల్వేలు, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఈ పథకం గురించి మోడీ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా చేసిన ప్రసంగంలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. అశ్విని వైష్ణవ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను వివరించారు. ఈ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం లభించిందని తెలిపారు. ఈ పథకం కోసం ఐదేళ్లపాటు రూ. 13,000 కోట్లు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. తొలిదశలో 18 సంప్రదాయ వృత్తులకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. వారికి పిఎం విశ్వకర్మ సర్టిఫికేట్లను జారీ చేసి గుర్తిస్తామని, ఆ తరువాత తొలిదశలో వారికి రూ.1లక్ష వరకు, రెండోదశలో రూ.2లక్షల వరకు రుణసదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఈ రుణంపై రాయితీ వడ్డీ రేటు 5శాతం అని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి,వృత్తి సంబంధిత పరికరాల కొనుగోలుకు ప్రోత్సాహం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ మద్దతు అందజేయనున్నట్టు చెప్పారు.వడ్రంగి పనివారు, పడవల తయారీదారులు, బ్లాక్స్మిత్, లాక్స్మిత్, గోల్డ్స్మిత్, కుండల తయారీదారులు, శిల్పులు, చర్మకారులు, తాపీ మేస్త్రీలు, తదితరులు ఈ పథకం కింద లబ్ది పొందవచ్చని చెప్పారు. ఈ పథకం కింద రెండు శిక్షణ కార్యక్రమాలను తీసుకురానున్నట్టు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్న వారికి రోజుకు రూ.500 ఉపకార వేతనంతో మెరుగైన శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణ తరువాత పరికరాల కొనుగోలుకు రూ.15వేల ఆర్థిక సాయం అందించనున్నట్టు చెప్పారు. సెప్టెంబరు 17నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. చాలా సరళ పద్ధతిలో సంప్రదాయ నైపుణ్యం కలిగిన వారికి రుణాలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు.పీఎం ఈబస్ సేవా పథకానికి ఆమోదం దక్కినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఈ స్కీమ్ కోసం 57,613 కోట్లు ఖర్చు చేయనున్నారు. సుమారు పదివేల కొత్త ఎలక్ట్రిక్ వాహనాలను దేశవ్యాప్తంగా అందించనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ మొత్తంలో కేంద్రమే 20వేల కోట్లు ఇవ్వనున్నది. 3 లక్షల కన్నా ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తారు. పీపీపీ పద్ధతిలో దాదాపు పది వేల ఈబస్సులు అందుబాటులోకి రానున్నాయన్నారు. పదేళ్ల పాటు ఆ బస్సులు నడవనున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పదివేల ఎలక్ట్రిక్ బస్‌లు పరుగులు పెట్టనున్నాయి. పీఎంఈబస్ సేవ పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదముద్ర వేసింది. ఈ స్కీమ్‌లో భాగంగా సిటీ బస్‌ల కార్యకలాపాలను వేగవంతం చేయనున్నారు. ఈ నిర్ణయంతో నగరాల్లో ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని, వాతావరణ మార్పులకు అనుగుణంగా ఈబస్‌లు నగర రోడ్లపై పరుగులు పెడతాయని మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు.

## సీఎం మెదక్ పర్యటన వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ జిల్లా పర్యటన వాయిదా పడింది. హైదరాబాద్ వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసిన కారణంగా సీఎం కేసీఆర్ పర్యటన వాయిదా పడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఈనెల 19వ తేదీన మెదక్ జిల్లాలో పర్యటించాల్సి ఉండగా.. వాతావరణ శాఖ అధికారుల సూచనలతో వాయిదా వేశారు. ఈక్రమంలోనే ఈనెల 19కి బదులుగా ఇదే నెల 23వ తేదీన పర్యటించబోతున్నట్లు సమాచారం. ఆరోజే మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు ఎస్పీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా కార్యాలయాన్ని కూడా ప్రారంభిస్తారు. ఆ తర్వాత పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొని మాట్లాడతారు. ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడడంతో కార్యకర్తలు కొంత నారాశకు గురయ్యారు.

# వాజ్‌పేయ్‌కు నేతల ఘన నివాళి



(మొదటిపేజీ తరువాయి)

సేవలను స్మరించుకున్నారు. ఢిల్లీలోని వాజ్ పేయి స్మారకం సదైవ్ అటల్ దగ్గరకు చేరుకున్న నేతలు అటల్ బిహారీ వాజ్ పేయికి శ్రద్ధాంజలి ఘటించారు. అంతకుముందు వాజ్‌పేయీ స్మారకార్థం ఏర్పాటు చేసిన ప్రార్థనా సమావేశంలో పాల్గొన్నారు. మాజీ ప్రధానమంత్రి, బీజేపీ అగ్ర శ్రేణి నేత దివంగత అటల్ బిహారీ వాజ్‌పాయి నాయకత్వం వల్ల భారత దేశం గొప్ప ప్రయోజనం పొందిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వాజ్‌పాయి వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయనకు నివాళులర్పించారు. భారత దేశ అభ్యున్నతిని పెంపొందించేందుకు వాజ్‌పాయి విశేష కృషి చేశారని తెలిపారు. అన్ని రంగాలనూ విస్తృత స్థాయిలో 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లడానికి ఆయన సేవలు దోహద పడ్డాయన్నారు. వాజ్‌పాయి వర్ధంతినాడు ఆయనకు నివాళులర్పిస్తున్న 140 కోట్లమంది భారతీయుల్లో తాను కూడా ఒకడినని మోదీ బుధవారం ట్వీట్ చేశారు. బీజేపీ నుంచి ప్రధాన మంత్రి పదవిని చేపట్టిన తొలి నేత వాజ్‌పాయి. ఆయన పార్టీకి ప్రజాదరణ సాధించడంలో విజయం సాధించారు. ఆరేళ్లపాటు సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆయన ప్రభుత్వ హయాంలో సంస్కరణలను అమలు చేసి, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారు. 2018 ఆగస్టు 16న 93 ఏళ్ల వయసులో పరమపదించారు. భాజపా అధికారంలోకి రావడంలో వాజ్‌పేయీ కీలక పాత్ర పోషించారు. వాజ్‌పేయీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రాటిక్ అలియన్స్(ఎన్‌డీఏ) ప్రభుత్వం 19982004 వరకు అధికారంలో ఉంది. భాజపా నుంచి ప్రధాని అయిన తొలి నేతగా గుర్తింపు పొందారు. ఆయన మూడు సార్లు ప్రధానిగా సేవలను అందించారు. 1996లో ప్రధాని అయినప్పటికీ ఆయన ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవలేదు. మళ్లీ 1998, 1999లో ప్రధానిగా ఎన్నికయ్యారు. అనారోగ్య కారణాలతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ 2018, ఆగస్టు 16న 93 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఆయనకు 2015లో ఆయనకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. వాజ్‌పేయి 1924 డిసెంబరు 25న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జన్మించారు. వాజ్ పేయి దేశానికి మూడుసార్లు ప్రధానమంత్రిగా సేవలందించి.. నిస్వార్థ రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలు అందుకున్నారు. 1996లో 13 రోజులు, 1998,99 కాలంలో 13 నెలలు, 1999 నుంచి 2004 వరకు ఐదేళ్ల పాటు పూర్తికాలం ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖ మంత్రిగా అటల్ పనిచేశారు. జనతా ప్రభుత్వం కూలిపోయినప్పుడు.. భారతీయ జనసంఘ్‌లోని ఇతర సభ్యులతో కలిసి భారతీయ జనతా పార్టీ పేరుతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ తర్వాత 15 ఏళ్లపాటు దేశమంతా పర్యటించి పార్టీ విస్తరణలో వాజ్ పేయి కీలక భూమిక పోషించారు. తన రాజకీయ జీవితంలో ఆయన 10 సార్లు లోక్ సభ, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1957లో బలరాంపూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా వాజ్ పేయి లోక్ సభకు ఎన్నికయ్యారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షబీభత్సం

న్యూఢిల్లీ, ఆగస్టు 16 : ఉత్తర భారతంలో కొండప్రాంతమైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుంభవృష్టి, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకు 60 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. సిమ్లాలోని సమ్మర్ హిల్స్ ప్రాంతంలో బుధవారం కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటికే 21 మృతదేహాలను వెలికి తీసినట్లు అధికారులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఆ రాష్ట్రంలో ఎడతెరిపి లేని వానలు పడుతున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. పలు నదులు ఉప్పొంగి ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలను వరదలు పోటెత్తాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. హిమాచల్ రాజధాని సిమ్లా లో మరోసారి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. సోమవారం నాడు సిమ్లాలోని సమ్మర్ హిల్ ప్రాంతంలో శివ్ మందిర్‌పై కొండచరియలు విరిగిపడి సుమారు 21మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ప్రాంతంలో ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మరోసారి అక్కడ భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. అయితే ఈ ఘటనలో ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. కాగా, హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాల కారణంగా నాలుగు రోజుల వ్యవధిలోనే సుమారు 60 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కుతెలిపారు. గత మూడు రోజుల్లో సాధారణ వర్షపాతం కన్నా 157 శాతం అధికంగా వర్షాలు కురిసినట్లు చెప్పారు. మరోవైపు ఖాంగ్రాలోని పోంగ్ డ్యామ్ వద్ద లోతట్టు ప్రాంతాల్లోని 800 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సీఎం వెల్లడించారు. ఇక రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆగస్టు 19వ తేదీ వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో నేడు కూడా ఆ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రానున్న రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) వెల్లడించింది. ఇప్పటికే వరదలు ముంచెత్తడంతో కాంగ్రాలోని పాంగ్ డ్యామ్ సమీపంలోని లోతట్టు ప్రాంతాల నుండి సుమారు 800మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ధాటికి డ్యామ్‌లో నీటి మట్టం పెరుగుతోందని అధికారులు తెలిపారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ప్రజలను తరలిస్తున్నామని అన్నారు. ఈ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. బుధవారం కూడా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. రాష్ట్రంలో మొత్తం 1200 రహదారులు దెబ్బతినగా.. వాటిల్లో 400రోడ్లను పునరుద్ధరించామని సీఎం అన్నారు. ఈ సారి రాష్ట్రంలో మొత్తం 170 కుంభవృష్టి, కొండచరియలు విరిగిపడిన ఘటనలు నమోదయ్యాయి. దాదాపు 9,600 ఇళ్లు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా సిమ్లా, సోలన్, మండీ, హమీర్‌పుర్, కాంగ్రా జిల్లాల్లో నష్టం అధికంగా ఉంది. ఉత్తరాఖండ్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. చమోలీ జిల్లా జోషిమఠ్ సమీపంలోని హెలాంగ్‌లో మంగళవారం సాయంత్రం ఓ భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా, మరో ఐదుగురిని శిథిలాల నుండి బయటకు తీసినట్లు రాష్ట్రవిపత్తు ప్రతిస్పందన దళం (ఆర్ఎస్ఎఫ్) తెలిపింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని బంటోలిలో కాలినడక వంతెన కూలిపోవడంతో రుద్రప్రయాగ్‌కు వెళుతున్న సుమారు 200మంది పర్యాటకులు చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు.

# డబుల్ ఇళ్ల పంపిణీకి రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఇంద్రా రెడ్డి మహమూద్ అలీ, మల్లారెడ్డి, పద్మారావు జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు. కాగా.. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇటీవల పలు కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం.. ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా అదే కోవలో పూర్తి చేయాలని చూస్తున్నట్టు కనిపిస్తోందనే టాక్ వినిపిస్తోంది. జిహెచ్ఎంసి పరిధిలో లక్ష ఇండ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని వాటిని వేగంగా పూర్తి చేస్తుందని, ఇప్పటికే 75 వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి అయిందని పురపాలక శాఖ మంత్రి తారక రామారావు తెలిపారు. జిహెచ్ఎంసి నగర పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియపైన ప్రగతి భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన నేపథ్యంలో పంపిణీ ప్రక్రియను జిహెచ్ఎంసి మరింత వేగవంతం చేసింది. జిహెచ్ఎంసి పరిధిలోని నగర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబిత ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌లతో పాటు ఈ సమావేశానికి జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇప్పటికే 70వేల ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, అర్హులైన లబ్దిదారులకు అందించే కార్యక్రమం వేగంగా నడుస్తుందని అధికారులు ఈ సమీక్ష సమావేశంలో మంత్రులకు తెలియజేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వెరిఫికేషన్ పక్రియ కూడా దాదాపు పూర్తి కావచ్చిందని తెలిపారు. ఇందులో సుమారు 4500 కు పైగా ఇండ్లను లబ్దిదారులకు అందించామని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉన్న సూమారు 70 వేల ఇండ్లను 5 లేదా 6 దశల్లో వేగంగా అందిస్తామని కేటీఆర్ తెలిపారు. వచ్చే వారంలోనే తొలి దశ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందదన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిహెచ్ఎంసి అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్రియ పంపిణీ పైన మంత్రులు పలు సూచనలను కేటీఆర్ తెలియజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి సంబంధించి నగర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని పూర్తిగా అధికార యంత్రాంగమే క్షేత్రస్థాయి పరిశీలన కూడా పూర్తిచేసి అర్హులను గుర్తిస్తున్నదని మంత్రులు పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గుర్తించిన లబ్దిదారులందరినీ వాటి కేటాయించనున్న ఇండ్ల వద్దనే అప్పజెప్పేలా పంపిణీ కార్యక్రమం ఉండాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించిన లబ్దిదారుల ఎంపిక, పథకాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లే విషయాన్ని కూడా మంత్రుల సమావేశంలో చర్చించారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ 'లీకేజీ'ని సీబీఐకి అప్పగించాలి

పేపర్ లీకేజీ దర్యాప్తు ఎంతవరకు వచ్చిందో నివేదిక అందజేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఏప్రిల్లో దాఖలు చేసిన పిటిషన్లోని అంశాలతో ఈ పిల్ దాఖలైంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన రిజిస్ట్రీ నంబర్ కేటాయించలేదు. సీజే ధర్మాసనం వద్ద విచారణ సందర్భంగా హోం శాఖ తరపున ప్రభుత్వ న్యాయవాది రూపేందర్ వాదనలు వినిపిస్తూ.. గ్రూప్-1 ప్రిలిమ్స్ పేపర్ లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలన్న పిటిషన్ ఇప్పటికే సింగిల్ జడ్జి వద్ద పెండింగ్లో ఉందన్నారు. ఆ పిటిషన్ విచారణ సందర్భంగా నిందితులపై కేసు నమోదు, అరెస్టు, దర్యాప్తు ఎక్కడి వరకు వచ్చింది.. వంటి అంశాలపై సిట్ మూడు నివేదికలను కూడా కోర్టుకు సమర్పించిందన్నారు. ఈ పిల్ దాఖలు చేసిన పిటిషనర్ బక్క జడ్సన్.. కాంగ్రెస్ పార్టీ నేత అని చెప్పారు. నిష్పక్షపాతంగా సిట్ను దర్యాప్తు చేయకుండా ధిక్కరణ పిటిషన్లు కూడా వేస్తూ అడ్డుకుంటున్నారని చెప్పారు.

**కిందిస్థాయి సిబ్బందిపైనే కేసులు..**

పిటిషనర్ తరఫున న్యాయవాది ఎస్.శరత్ కుమార్ వాదనలు వినిపించారు. పేపర్ లీకేజీ అంశంలో టీఎస్పీఎస్సీకి చెందిన కిందిస్థాయి సిబ్బందిపైనే సిట్ కేసులు పెట్టిందని.. ఉన్నతాధికారులను మాత్రం వదిలేసిందని చెప్పారు. పాస్వర్డ్ లీక్‌కు కారణమైన టీఎస్పీఎస్సీ ఛైర్మన్, కార్యదర్శిపై ఎలాంటి కేసు పెట్టలేదన్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్‌తో పాటు మరికొన్ని నియామక పరీక్షల పేపర్లు లీక్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల్లో నిరాశ, నిస్పృహలు నెలకొన్నాయని వెల్లడించారు. పిల్‌కు నంబర్ వేయాలని రిజిస్ట్రీని ఆదేశించడంతోపాటు దర్యాప్తును సీబీఐకి అప్పగించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. సింగిల్ జడ్జి వద్ద ఉన్న పిటిషన్ను కూడా ఈ పిల్‌కు జత చేసేలా దరఖాస్తు చేయాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేసింది.



## పేపర్ లీకేజీలో మరో ముగ్గురు అరెస్ట్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో మరో ముగ్గురు అరెస్టయ్యారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ప్రవీణ్ బంధువులైన ముగ్గురిని సిట్ అరెస్టు చేసింది. తాజా అరెస్టులతో కలిసి పేపర్ లీకేజీ వ్యవహారంలో మొత్తం అరెస్టు అయిన వారి సంఖ్య 99కి పెరిగింది. అరెస్టయిన ముగ్గురు నిందితులు ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రవీణ్‌కు సహకరించినట్లు దర్యాప్తులో తేలింది. మరో వైపు ఈ కేసులో ఏ2 రాజశేఖర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు తిరస్కరించింది. ఇప్పటికే రాజశేఖర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ మూడుసార్లు తిరస్కరణకు గురైంది.

## మనది పేగుబంధం.. వారిది ఓటు బంధం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఇక్కడికి గూగుల్, ఇన్ఫోసిస్ కంపెనీలను కూడా తీసుకొస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే తెలంగాణలో రూ.4వేల పెన్షన్ ఇస్తామని రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని సైతం ఎమ్మెల్సీ కవిత ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.4వేల పెన్షన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అవిరాళంగా కృషి చేస్తుందని అన్నారు. రైతును రాజుగా చేసే పక్రియ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని, తెలంగాణ అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని ప్రశంసించారు. దక్షతతో సుపరిపాలన గావిస్తే దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ నిరూపించారని అన్నారు. దేశ జనాభాలో 70 శాతం మంది వ్యవసాయం, అనుబంధం రంగాలపై ఆధారపడి ఉన్నారు. దేశ జనాభాకు అవసరమైన ఆహారాన్ని అందిస్తుంది రైతులు. అలాంటి రైతులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. కుల వృత్తుల వారు స్వగ్రామంలో ఉపాధి పొందడానికి ప్రభుత్వం ఆయా పథకాలను అందిస్తుందని, మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ, యాదవులకు సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం బోధన్ నియోజకవర్గంలో ప్రారంభంకానుండడం విశేషమని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు అనూహ్యంగా వస్తున్న మద్దతును గమనిస్తున్న ప్రత్యర్థులకు గుబులు పట్టుకున్నదని, ఇప్పటి వరకు పోటీకిసై అన్న ప్రతిపక్షాల అభ్యర్థులు పోటీచేయాలా.. జారుకోవాలా అన్న సందిగ్ధంలో పడ్డారని ఎమ్మెల్యే షకీల్ ఎద్దేవా చేశారు. తనపై పోటీచేయాలనుకుంటున్న ఓ మాజీ మంత్రి ఇల్లు ఎక్కడ ఉందో కూడా నియోజకవర్గంలోని 95 శాతం ప్రజలకు తెల్వదని విమర్శించారు. బోధన్ నియోజకవర్గాన్ని సీఎం నాయకత్వంలో వందలాది కోట్లతో అభివృద్ధి చేశామని, ఈసారి బీఆర్ఎస్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని షకీల్ అన్నారు.

## వరంగల్ జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

వరంగల్, ఆగస్టు 16 (మనం న్యూస్): వరంగల్ జిల్లాలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ సిటీ నుంచి తొర్రూరు వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఐదుకు చేరింది. గాయపడిన ఇద్దరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. ఉదయం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాద బాధితులంతా కూలీలని గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడపడమే ప్రమాదానికి కారణంగా స్థానికులు ఆరోపించారు. డ్రంక్ డ్రైవ్ ప్రమాదకరమని పోలీసులు ఎంత మొత్తుకుంటున్నా ప్రమాదాలు తప్పడం లేదు. తాగేసి డ్రైవింగ్ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. తెల్లవారుజామున ఓ లారీ డ్రైవర్ ఫుల్లుగా మద్యం సేవించి.. రాంగ్ రూట్‌లో వెళ్లి ఆటోను గుద్దాడు. ప్రమాదానికి లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలుస్తోంది. ఫూటుగా మద్యం సేవించి, రాంగ్ రూట్‌లో లారీని నడపడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఆటో నుజ్జునుజ్జు అయిపోయింది. మృతదేహాలన్నీ ఆటోలోనే చిక్కుకుపోయాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## బీఆర్ఎస్‌లో మరో పార్టీ విలీనం

హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో మరో పార్టీ విలీనం అయింది. మహారాష్ట్రకు చెందిన స్వరాజ్య మహిళ సంఘటన్ బీఆర్ఎస్‌లో విలీనమైంది. స్వరాజ్య మహిళ సంఘటన్ అధ్యక్షురాలు వనితా తాయి గుట్టే, సభ్యులు కలిసి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. మహారాష్ట్ర భాజపా నాయకులు భయ్యా సాహెల్ పాటిల్, అర్జున్ వాంఖడే, ఎన్సీపీ కార్పొరేటర్ జయంత్ చౌదరి, శివసేన నాయకుడు దత్తరాజ్ దేశ్ ముఖ్ తదితరులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణలోని మహిళా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయని.. ఇలాంటి విధానాలు మహారాష్ట్రలోనూ అమలు కావాలని బీఆర్ఎస్‌లో చేరిన స్వరాజ్య మహిళ సంఘటన్ అధ్యక్షురాలు వనితా తాయి గుట్టే కోరారు. క్రాంతికారీ శేత్కరీ పార్టీని బీఆర్ఎస్‌లో విలీనం చేస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు సతీశ్ పాల్వే ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 14న బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ను పాల్వే నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు కలిశారు. వారికి కేసీఆర్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానం పలికారు. పాల్వే మాట్లాడుతూ.. రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర అణగారిన వర్గాల కోసం పనిచేసే లక్ష్యంతో పార్టీని ఏర్పాటు చేశానని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఏర్పాటైన బీఆర్ఎస్‌లో తమ పార్టీని విలీనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యాచరణను మహారాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామన్నారు.

## నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- పోలీస్ కమీషనర్ శ్వేత



సిద్దిపేట, ఆగస్టు 16, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి సిటి పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో‌ఇ 17వ తేదీ నుండి 24వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. ఏవైనా కార్యక్రమాలకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## హైకోర్టు ప్రశంసాపత్రం అందుకున్న పిపి వెంకట్‌లింగం





సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16, మనం న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా సెషన్స్ కోర్టులో పిపిగా పని చేస్తున్న వెంకటలింగం హై కోర్టు నుండి ప్రశంసా పత్రాన్ని అందకున్నారు. నేరస్తులకు శిక్షలు పడడంలో కోర్టుల్లో మొదటి స్థానంలో నిలిచిన పిపి వెంకటలింగం చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ ప్రసాద్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటలింగం మాట్లాడుతూ ఈ గుర్తింపు రావానికి సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత, పోలీస్ అధికారుల ప్రోత్సాహం, సలహాలు, సూచనలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రథమ స్థానం ప్రశంసా పత్రం అందుకున్న పిపి వెంకటలింగంను పోలీస్ అధికారులు , కోర్టు సిబ్బంది తదితరులు అభినందించారు.

## ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

- ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన



కొండపాక, ఆగస్టు 16, మనం న్యూస్: ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా భవిష్యత్తులో రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని జిల్లా పట్టు పరిశ్రమ అధికారిని సునీత అన్నారు. కొండపాక మండలం దుద్దెడ రైతు వేదికలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, కొండపాక మండలాలకు చెందిన రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాల్సిన ఆవశ్యకత, లాభాలపై అవగాహన కలిపచారు. సాగు పద్ధతులపై ఆర్టికల్చర్, ఉద్యానవన శాఖ ఆయిల్‌ఫెడ్ వ్యవసాయ శాఖ అనుసంధానంతోపాటు పలు అంశాలను వివరించారు. ఆయిల్ ఫెడ్ రాష్ట్ర కన్సల్టెంట్ రాజశేఖర్‌రెడ్డి సాగు ఏ విధంగా చేయాలి, అంతర పంటలు ఎలా వేసుకోవాలో వివరించారు. నెటాఫిమ్ ఏజి ఎం సుబ్బారావు, డ్రిప్ మేనేజ్‌మెంట్, ఫర్టిగేషన్, నీటి యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ సర్పంచ్ మహదేవ్ గౌడ్, వ్యవసాయ శాఖ గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, ఉద్యానవన అధికారి పండరి, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ శంకర్, కొండపాక మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, మద్దూరు, కొమురవెల్లి వ్యవసాయ అధికారులు రామకృష్ణ, నరేష్, మూడు మండలాల ఏఈఓలు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, కీర్తన, అనిల్ పాల్గొన్నారు.

## రైతుబాంధవుడు సీఎం కేసీఆర్

- రైతుబీమాతో రైతన్నలకు ధీమా
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, ఆగస్టు 16, మనం న్యూస్: రైతు హితమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తూ రైతు బాంధవుడిగా పేరుగడించారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. రైతుబీమా ప్రవేశపెట్టి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కరువు కాటకాలతో, రైతన్నల ఆత్మహత్యలతో రైతుల ఆకలి చావులతో, ఆర్తనాదాలో తెలంగాణ ప్రాంతం తల్లడిల్లిపోయిందన్నారు. అప్పుల బాధతో రైతులు మరణిస్తే వారి కుటుంబాలు అనాథలయ్యాయని, తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేఈసార్ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఇంత వరకు రాష్ట్రంలో 37 లక్షల 77 వేల మంది రైతులకు రైతుబీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కేవలం తొగుట మండలంలోనే 140 మంది రైతులకు పరిహారం అందించడం జరిగిందన్నారు. తెలంగాణ తరహాలో కాంగ్రెస్, బీజేపి రాష్ట్రాల్లో రైతుహిత పథకాలు అమలు అవుతున్నాయా అని ఆయన ప్రశ్నించారు. కావున రైతులు, ప్రజలు వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, ఏఎంసి వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి, నాయకులు బిక్కనూరి శ్రీశైలం, అల్వాల రాజిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు మాదాసు అరుణ్‌కుమార్, కోల కనకయ్య, రమేష్, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు ప్రజాస్వామ్యానికి పునాది

- ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్





సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, మనం న్యూస్ః ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గతంలోనే ఏర్పాటు చేసిన ఈవియం, వివి ప్యాట్ అవగాహన శిభిరంలో కలెక్టర్ స్వయంగా సంతకం చేసి ఈవియం మిషన్ ద్వారా ఓటు వేశారు. అనంతరం వివి ప్యాట్ స్లిప్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవియం మిషన్, వివి ప్యాట్ అవగాహన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలొని ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో తెలుసుకోవాలన్నారు. ఈ శిభిరంలో అవగాహన పొందిన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

# కమీషన్ల కోసం కక్కుర్తి

- పథకాలన్నీ బీఆర్ఎస్ నేతలకే
- అర్హులకు మాత్రం మొండిచేయి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి





హుస్నాబాద్, ఆగస్టు 16, (మనం న్యూస్): కమీషన్ల కోసం బీఆర్ఎస్ నేతలు కక్కుర్తి పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో నిర్వహించిన బీజేపీ ''పల్లెబాట'' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశ పెడుతున్న పథకాలు ఎవరెవరికి వచ్చాయో ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు బీజేపీ తరుపున గ్రామ గ్రామన పర్యటిస్తున్నామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గృహలక్ష్మి, బిసి బంధు, డబుల్ బెడ్‌రూం, దళితబంధు పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందడంలేదని ఆయన మండిపడ్డారు. గ్రామాల్లో పర్యటిస్తుంటే ఏవరిని కలిసిన గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు పథకాలు రావడం లేదని ప్రజలు స్పష్టంగా తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కమీషన్లకు కక్కుర్తి పడి, వాళ్లకు కమీషన్లు ఇచ్చే వారి దగ్గరి నుండి పైసలు తీసుకొని పథకాలను అందజేస్తున్నారని ఆయన ఆరోపించారు. అర్హులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. మహ్మదాపూర్ గ్రామానికి చెందిన పొన్నం మూగయ్య ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడంతో సమస్యను అధికారులకు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికి అతనికి డబుల్ బెడ్‌రూం, గృహలక్ష్మి పథకం ఇవ్వకపోవడం బాధకరమన్నారు. ఇల్లు లేక కుటుంబంతో సహ మరో ఇంటిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి అర్హులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న బీజేపీ నాయకులను కలవండి మీ సమస్యను తెలియపర్చండి మీ తరుపున మేము పోరాడుతాం అంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బద్దిపడగ జయపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పూదరి కిష్టయ్య, కోశాధికారి ఇటిక్యాల కుమార్ స్వామి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు కవ్వ రాంరెడ్డి, బూత్ అధ్యక్షుడు బొల్లి సుధాకర్, నాయకులు కోమటి సత్యనారాయణ, ఏలవేని శ్రీనివాస్, వేముల సాయి, జెట్టి సాయి, అలివేలి చింటు, ఏము రమేశ్, తదితరులున్నారు.

# బెల్ట్‌షాపులను ఎత్తివేయాలి

- ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా



హుస్నాబాద్, ఆగస్టు 16, (మనం న్యూస్): పట్టణ కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని గురువారం పట్టణ కేంద్రానికి చెందిన మహిళలు స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమానికి బిసి నాయకుడు పచ్చిమట్ల రవీందర్ మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలి పని చేసుకుని జీవించే కార్మికులు, యువకులు మద్యానికి బానిసై ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అనారోగ్యం పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసాడు. దీంతో ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నడుస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. లివర్ సంబంధిత వ్యాధితో ఇప్పటికే పట్టణ కేంద్రంలో 20 మంది చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాత్రి రెండు గంటల వరకు కూడా మద్యం అమ్మకాలు చేపట్టడం జరుగుతుంది దన్నారు. ఆగస్టు 15 న కూడా విచ్చలవిడిగా బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయించారని ఆయన మండిపడ్డారు. ఎక్సైజ్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న సుభాష్‌నగర్‌లోని బెల్ట్‌షాపులు స్వాతంత్ర్య దినోత్సవం నాడు కూడా అమ్మడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పూదరి శ్రీనివాస్, పిల్లి కనుకయ్య, తాళ్ళపల్లి రాజయ్య, పిల్లి కనుకవ్వ, బైరి రవీందర్, తాళ్ళపల్లి కొంరయ్య, బండి యాదగిరి, సుదగోని కనకయ్య, బండారు రామస్వామి, పూదరి రామస్వామి, తాళ్ళపల్లి స్వరూప, బైరి రాధ, బైరి రమ, పోలవేని మల్లవ్వ, తదితరులున్నారు.

## ఆరెకటికలకు వైన్స్ టెండర్లలో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజభీంకార్ అశోక్ దాదా



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 16, మనం న్యూస్: ఆరెకటికలంతా ఐక్య పోరాటం చేస్తేనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజభీంకార్ అశోక్ దాదా అన్నారు. ఈనెల 18న సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్‌లో నిర్వహించతలపెట్టిన మహాధర్నా కార్యక్రమం కరపత్రికను సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆరెకటికలకు వైన్స్ టెండర్లలో 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమకు మాట ఇచ్చారని, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై పునరాలోచించి తమకు 30 శాతం రిజర్వేషన్‌లు వైన్స్ టెండర్లలో కల్పించాలని కోరారు. అలాగే 500 కోటతో ఆరెకటికల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బిసిడి నుండి తమను బిసి ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం ఈనెల 18న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధార్నా కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకిషన్, రవిందర్, జిల్లా అధ్యక్షులు మధు సూదన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

- రెండవ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె



సిద్దిపేట రూరల్, ఆగస్టు 16 మనం న్యూస్: కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కంటిమీద కునుకు లేకుండా ప్రజలకు సేవలందించిన రెండవ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించానలి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో రెండవ ఏఎన్ఎంలుగా పని చేస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో రెండవ ఏఎన్ఎంలు బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు ఏఐటియుసి కిస్టాపురం లక్ష్మణ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రుల్లో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు గత పది రోజులుగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లయినా లేదన్నారు. విఆర్ఏలను, ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన రాష్ట్రప్రభుత్వం రెండవ ఏఎన్ఎంలను కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ఎంతో సేవ చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి శంకుస్థాపన



రామచంద్రాపురం, ఆగస్టు 16, మనం న్యూస్: భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో సుమారు రూ. 32 లక్షలతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రహరీగోడ లేకపోవడంతో మహిళబూ భవన్, పాఠశాల విద్యార్థులకు భద్రత కరువైందని, దీన్ని గుర్తించి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మించడం జరుగుతుందన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆమె సూచించారు. ప్రతి కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్, కాలనీ సొసైటీ అధ్యక్షులు రాజు, సర్కిల్ అధ్యక్షులు రాణి యాదవ్, శ్రీలత, స్వరూప, శ్రీదేవి, రామ్‌లక్ష్మి, జెలున్, స్వర్ణవాణి, శ్రీలక్ష్మి, విజయభారతి, దేవి, సెక్రటరీ రాములు, డైరెక్టర్లు రాధాకృష్ణ, అన్నపూర్ణమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం

- కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రాపురం, ఆగస్టు 16, మనం న్యూస్: రామచంద్రాపురం డివిజన్ రాయసముద్రం చెరువు కబ్జాపై మిగిలిన సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ పుష్ప నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానికుల రాకపోక లకు, పాదచారులకు , వాహనదారులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుమారు రూ. 50 లక్షల జిహెచ్ఎంసి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎలాంటి లోపం లేకుండా నాణ్యాతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ శాఖ ఏఈ ప్రభు, రాంచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్త, వాసుదేవ్ , మల్లేశం పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి




సంగారెడ్డి, ఆగస్టు 16, మనం న్యూస్: కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి సెకంట్ ఏఎన్ఎంలుగా గ్రామాల్లో పని చేస్తున్నప్పటికీ నేటికీ పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, మాధవి, సంపూర్ణ, సంగీత పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకై వెళ్తున్న యువకుడికి టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ సన్మానం



సంగారెడ్డి, ఆగస్టు 16, మనం న్యూస్: మెరుగైన చదువుల కోసం అమెరికా వెళ్తున్న యుఃవకుడికి టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ బుధవారం సన్మానించారు. సంగారెడ్డి పటణంలోని చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో చింతా ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తరుణ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పై చదువుల కోసం అమెరికా వెళుతున్న తరుణ్‌ను చింతా ప్రభాకర్‌రెడ్డి అభినందించి సంతోషం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ప్రవర్తనతో మెలిగి తల్లిదండ్రులకు,ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని తరుణ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుగౌడ్, ఆర్. వెంకటేశ్వర్లు, చెన్నయ్య, జలంధర్ పాల్గొన్నారు.

# యూఎస్ 341 మిర్చి విత్తనాల విషయంలో రైతుల అపోహలు అశాస్త్రీయం

- మండల వ్యవసాయ అధికారి నరసింహారావు

**ములుగు జిల్లా వాజేడు మండలంలో ధర్మవరం శ్రీ సత్య కష్ణ ఆగ్రో ఏజెన్సీ ద్వారా విక్రయించిన యూఎస్ 341 మిర్చి విత్తనాలు మొలకెత్తడంలో కాలయాపన జరిగిందనే విషయంలో రైతులు గగ్గోలు పెట్టగా ఈ విషయంపై మనం వాజేడు విలేఖరి రైతులు, వ్యవసాయ అధికారి నుండి వివరాలు ఇలా ఉన్నాయి.**

వాజేడు, ఆగస్టు 16, మనం న్యూస్: మిర్చి వ్యవసాయ సాగు అనగా చాలా శ్రమ డబ్బుతో కూడుకున్నది. మిర్చి సాగు చేస్తున్న రైతులు విత్తన కొనుగోలు దగ్గర నుండి పంట చేతికి వచ్చి మార్కెట్లో అమ్మేంతవరకు రైతుకు కత్తిమీద సామేనని చెప్పవచ్చు, ఇటువంటి వ్యవసాయ సాగు చేసేటప్పుడు రైతులు అనుక్షణం జాగ్రత్తతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అడుగులు వేయటం సహజమే. ములుగు జిల్లాలో వాజేడు, వెంకటాపురం, వేటూర్ నాగారం, మండలాలలో ఇక్కడ ఉన్న భూసారానికి వాతావరణానికి 341 మిర్చి సాగు అనుకూలమని ముందుగానే రైతులు మే నెలలో విత్తన కొనుగోలు చేసి ఆగస్టు మొదటి వారంలో ప్రత్యేక నర్సరీలు ఏర్పాటు చేసుకొని విత్తనాలు వేస్తారు. విత్తనాలు సహజంగా ఏడు నుండి తొమ్మిది రోజుల మధ్యలో మిర్చి గింజలు మొలకెత్తుతాయని అనుభవిజ్ఞులైన రైతులు చెబుతున్నారు. కాగా ఈ సంవత్సరం మిర్చి వ్యవసాయముకై 3 4 1 విత్తనాలను ధర్మవరం గ్రామంలో గల శ్రీ సత్య కష్ణ ఆగ్రో ఏజెన్సీ ద్వారా కొంతమంది రైతులు విత్తన కొనుగోలు చేసి నారుపోయగా అన్ని గింజలు మొలకెత్తడానికి 9 నుండి 12 రోజుల సమయం తీసుకోవడంతో ఏడవ రోజు దాటిన దగ్గర నుండి రైతులు సదరు 341 విత్తనాలు విక్రయించిన డిస్ట్రిబ్యూటర్, యూఎస్ అగ్రి సీడ్స్ 341 కంపెనీ మోసం చేసిందంటూ రైతులు గగ్గోలు చేయగా విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ జిల్లాస్థాయి అధికార యంత్రాంగం దిగివచ్చి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన అన్ని ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి నీ మనం ప్రతినిధి వివరణ కోరగా

**అపోహలు అశాస్త్రీయం**

వాజేడు మండలంలో గల ధర్మవరం, అయ్యవారిపేట, రాంపురం, పేరూరు, గ్రామాలలో యూఎస్ 341 విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు గింజలు మొలకెత్తే విధానంలో ఆలస్యం జరిగిందని రైతులు భయ భ్రాంతులకు గురికానవసరం లేదని తెలుపుతూ శాస్త్రీయ విధానంలో 7 నుండి20 రోజుల మధ్యలో భూసారం, వాతావరణ ప్రభావము వలన విత్తనాలు మొలకెత్తుతాయని వివరించారు.

కాగా శ్రీ సత్య కష్ణ ఆగ్రో ఏ జెన్సీ నుండి రైతులకు విక్రయించిన విత్తనాలను లాట్ నెంబర్ 193964 70002 గల కొన్ని శాంపిల్స్ తీసుకొని 27 మే 2023న వ్యవసాయ విత్తన పరీక్షా కేంద్రం రాజేంద్రనగర్ హైదరాబాద్ వారికి పంపి పరీక్షించగా మొలకశాతం 78, విత్తన ప్యూరిటీ 99% ఉందని విత్తన పరీక్ష కేంద్రం రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు పంపిన ప్రయోగశాల నివేదిక వచ్చిం దని తెలియజేశారు.341 విత్తనాలలో ఎటువంటి జన్యుపరమైన లోపాలు లేవని ప్రయోగశాలల నివేదిక ప్రకారం తెలుస్తుందని అటువంటి అప్పుడు మొలకెత్తిన విత్తనం కాపురాదు అనడంలో శాస్త్రీయత లేదని వివరించారు.

**అన్ని గింజలు మొలకెత్తాయి**

**రైతు అల్లి సూరిబాబు**

అదే గ్రామానికి చెందిన అల్లి సూరిబాబు అనే రైతు వద్దకు మనం ప్రతినిధి వెళ్లి మిర్చి నర్సరీని పరిశీలించి సదరు రైతును వివరణ అడగగానా మడిలో అన్ని గింజలు మొలకెత్తేయని మొలక శాతం సుమారు 97% వచ్చిందని విత్తనం పైన ఎటువంటి అపోహ సరికాదని తెలియజేశారు.

**మొలక శాతం బాగానే ఉంది**

**మిర్చి రైతు రమేష్**

మా నర్సిరిలో ఎటువంటి సమస్యలు లేవు, నేను అన్ని విత్తనాలను ఒకేరోజు పెట్టలేకపోయాను, కాబట్టి రెండు మూడు రోజుల తేడాతో అన్ని గింజలు మొలకెత్తాయి. నాకున్న డౌట్స్ ని వ్యవసాయ అధికారితో సంభాషించి నివత్తి చేసుకున్నా.

**నాపై బురదజల్లే ప్రయత్నమే**

**డిస్ట్రిబ్యూటర్**

సుమారు30 సంవత్సరాల క్రితం సత్య కష్ణ ఆగ్రో ఏజెన్సీ స్థాపించి అప్పటినుండి వివిధ రకాల మిర్చి విత్తనాలను విక్రయిస్తున్నానని, ఇక్కడ రైతులు కుటుంబ సభ్యుల వలె కలిసి ఉంటామని, మండలంలో నేనంటే గిట్టని వారు కొందరు నావ్యాపారం ను అణిచివేయడం కోసం కుట్ర పూరితంగానా రైతులకు మాయమాటలు చెప్పి నాపై ఉష గొలుపుతు ఉన్నారని డిస్ట్రిబ్యూటర్ పిన్నమరాజు సోమరాజు వాపోయారు.

యూఎస్ అగ్రిసీడ్ కంపెనీకి 3 4 1 విత్తనాలను విక్రయించడానికి తెలంగాణ ప్రభుత్వమే అనుమతించిందని, నేను కేవలం మధ్యవర్తినేనని, రైతులకు ఎటు వంటి నష్టం జరిగిన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేశా రు. ఏది ఏమైనా రైతే ఈ దేశానికి వెన్నుపూస కాబట్టి రైతులు బహుళ జాతి కంపెనీల వలలో చిక్కకుండా ప్రభుత్వాలే చర్యలు తీసుకోవాలి.

## అధికారులు సమిష్టితో పని చేయాలి

- ఆర్డీవో రామ్మూర్తి



స్టేషన్ ఘణ్‌పూర్, ఆగస్టు 16, మనం న్యూస్ : ఆర్‌డిఓ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఘనపూర్ తహశీల్దార్ ఘనపూర్ ఎంపిడిఓ కార్యాలయం ఘనపూర్ నందు ఘనపూర్ నియోజకవర్గం స్థాయి నందలి అన్ని మండలాల తహశీల్దార్ లు డిప్యూటీ తహసీల్దార్ లు మరియు సూపర్వైజర్ ఆఫీసర్ లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామ్మూర్తి మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు కొరకు దరఖాస్తుల స్వీకరణ. ఓటర్ జాబితా నందు ముఖ్య అతి ముఖ్యమైన ప్రముఖుల ఓట్ల గుర్తింపు.ఒకే పోలింగ్ కేంద్రం లో 1500 ఓటర్లు దాటితే కొన్ని ఓట్లను వేరొక పోలింగ్ కేంద్రం నకు మార్చుట. ప్లానింగ్ చేయాలని ఒక గ్రామం లో ఒక పోలింగ్ కేంద్ర పరిధిలో రెండు పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువ ఉంటే వాటిని వేరే పోలింగ్ కేంద్రాలకు మార్చుట గురించి మరియు ఎన్నికల విషయంలో ముమ్ముందు చేసే విధి విధానాలు అధికారుల సమస్యతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు రానున్న ఎన్నికల దష్టిలో పెట్టుకొని అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ అందుబాటులో ఉండాలని ఓటర్ లిస్టు మరియు బూతుల ఏర్పాటు విషయంలో గ్రామాల అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపణీ



స్టేషన్ ఘణ్‌పూర్, ఆగస్టు 16, మనం న్యూస్ : ఈరోజు స్టేషన్ ఘనపూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలో సంకెళ్ళ బాలయ్యకు 20 వేలు, తోట వెంకన్నకు 20 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులు లిమాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలి సాంక్షన్ చేయడం జరిగింది. ఈ చెక్కులు శివునిపల్లి బూర్ల లతా శంకర్ గారిలి చేతుల మీదుగా అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్, కడియం యువసేన శివునిపల్లి అధ్యక్షులు బూర్ల రాజు,శివునిపల్లి సోషల్ మీడియా ఇంచార్జి గుర్రం వినయ్ బూర్ల శ్రీను, దశరదం, తిరుపతి, పాషా, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



జనగాం, ఆగస్ట్ 16, మనం న్యూస్ : రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో. జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ గారు స్వీప్ ఆక్టివిటీస్ పైన అన్నీ జిల్లాల కలెక్టర్‌లతో వీ డియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

## రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నపం

- భానుచందర్

స్టేషన్ ఆగస్టు 16 మనం న్యూస్: ఇటీవల కొన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కొన్ని సంక్షేమ పథకాలను గ్రామీణ డాక్ సేవక్‌లకు అందకుండా తిరస్కరిస్తున్నారు. గ్రామీణ డాక్ సేవక్‌లు ప్రభుత్వ ఉద్యోగులు కావున వారు అర్హులు కాదంటూ ప్రభుత్వ అధికారులు ప్రకటిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిల ఆలోచించాలని భానుచందర్ అన్నారు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాస్తవంగా చూసినట్టయితే గ్రామీణ డాక్ సేవక్‌లు తమ ఉద్యోగులు కాదని పోస్టల్ శాఖనే ప్రకటించింది. వారు తాత్కాలిక ప్రాతిపదిక పనిచేస్తు న్నారు. ఉద్యోగులు కాదని సేవక్‌లు మాత్రమేనని వారు స్పష్టంగా ప్రకటించారు.

**గ్రామీణ డాక్ సేవక్‌లు ప్రభుత్వ ఉద్యోగులు కాదు.**

పోస్టల్ శాఖ పరిధిలో పని చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కారు. వారు కేవలం సేవక్‌లు మాత్రమే. జీడిఎస్‌లను నియామకానికి సంబంధించినంత వరకు తాత్కాలిక పద్ధతిన నియమించుకున్న సిబ్బంది మాత్రమే. జీడీఎస్ సర్వీసు రూల్స్ నిబంధనలలో పేరా నెంబర్ 3 వివిఐలో పేర్కొన్న విధంగా సేవక్ అంటే ప్రభుత్వ సేవలను అందించే వారు..సేవక్ లు ప్రభుత్వ ఉద్యోగులు కారు' ఈ నిబంధన ప్రకారం జీడీఎస్‌లు తాత్కాలిక ప్రాతిపదిక, అదీ కొన్ని



గంటల పని కోసం కొంత మొత్తం పారితోషికం చెల్లించి నియమించు కోవడం జరిగింది. కావున గ్రామీణ డాక్ సేవక్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను పొందడానికి అర్హత కలిగి ఉంటారని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పేర్కొన్నారు

**చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్**

**(సీపీఎంజీ)తెలంగాణ సర్కిల్**

జారీచేసిన సర్క్యులర్‌ను అనుసరించి మాకు వెంటనే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను అందించాలని... గ్రామీణ డాక్ సేవక్ లను లబ్దిదారులుగా గుర్తించేందుకు ఆటంకాలు సష్టించ వద్దని కోరుతున్నాం.

## భాషా పండితుల, విద్యార్థుల శ్రేయస్సు నాకు ప్రధానం

- రాష్ట్ర ఉపాధ్యాయ పండిత్ పరిషత్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు
- డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు



బషీరాబాద్, ఆగస్టు 16, మనం న్యూస్: భారతీయ భాషలను అన్ని రాష్ట్రాల ప్రజలు, ఆసక్తి ఉన్నవారికి నేర్పించాలి అనే ఉద్దేశ్యంతో భారతీయ భాషలు కేంద్రీయ సంస్థ, మైసూరు, సెంట్రల్ గవర్నమెంట్ నుండి డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు గారిని మన తెలంగాణ రాష్ట్రం నుం డి ఒక సంవత్సరం పాటు కన్నడ భాష డిప్లొమా కోసం సెలక్ట్ చేశారు.అక్కడ మంచి వాతావరణం, మంచి భోజనం, గెస్ట్ హౌస్, హాస్టల్ సదుపాయం, ఐదు సంవత్సరాలపాటు హనరోరియం, వారానికి రెండు రోజుల సెలవు లతో పాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నది. ఇలా ఈ ట్రైనింగ్ ద్వారా జాతీయ సంబంధాలతో పాటు గుర్తింపు కూడా లభిస్తుంది. కానీ సంఘ సేవకు, పండితుల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ కట్టుబడి ఉండే డాక్టర్ మానుపూరి వెంకటేశ్వర్లు వికారాబాద్ జిల్లా పండితులకు అందుబాటులో లేనట్లయితే చాలా నష్టం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్ మరియు జిల్లా భాషా పండితుల కోరిక మేర కు, సెంట్రల్ ఆర్డర్‌ను కూడా క్యాన్సల్ చేయించుకోవడానికి సిద్ధమ య్యారు. అలాగే వెంకటేశ్వర్లు గారు పనిచేస్తున్న జడ్పీహెచ్ఎస్ జీవన్గి గ్రా మ ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా వెంకటేశ్వర్లు సేవల ను వదిలి పెట్టడానికి సిద్ధంగా లేరు. గ్రామ సర్పంచ్ మరియు ఎస్ఎంసి కమిటీ కూడా వెంకటేశ్వర్లు గారిని విద్యార్థులతో దూరం చేయకూడదని, ఈ ఆర్డర్‌ను క్యాన్సిల్ చేయవలసిందిగా జిల్లా విద్యాధికారి గారికి మె మోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో వెంకటేశ్వర్లు మాట్లాడు తూ గ్రామం నుండి గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరో తరగ తి నుండి పదో తరగతి విద్యార్థులకు హిందీ సబ్జెక్టు లేకపోతే నష్టపోతారని గ్రామ పంచాయతీ నుండి తీర్మానం చేసి ఇవ్వడం జరిగింది సెంటర్ నుం డి వచ్చిన ఆర్డర్ ను క్యాన్సల్ చేసుకోమని కోరడం జరిగింది దీనిపై ఆలోచించి ఆర్డర్ ను క్యాన్సల్ చేసుకుంటానని పేర్కొన్నారు ఇట్టి విషయంపై గ్రామస్తులు హిందీ పండిత్ సారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తాండూరు పట్టణంలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు

- 2 వ రోజు సమ్మె మోకాళ్ళ పైన నిరసన
- రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ సిఐటియు




తాండూరు. ఆగస్టు 16, మనం న్యూస్: తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు తాండూరు పట్టణంలో కాంట్రాక్టు సిఐటియు 2వ రోజు సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము 1520 ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి ఖాళీ పోస్టుల్లో కాంట్రాక్ట్ వారిని సీనియార్టీ ప్రకారంగా రెగ్యులర్ చేయా లని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే రాష్ట్ర ప్రభు త్వానికి ఉన్నతాధికారులకు విన తి పత్రాలు సమర్పించా మని అన్నారు. అలాగే జులై 31వ తే దీన సమ్మె నోటీసు కూడా ఇచ్చారు ఆగస్టు 15 నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయం తీసుకొని నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం స్పందించక పోవడం శోచనియౌ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎం లందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో రా ష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ఇటీవల కాలంలో మెడికల్ ఆఫీసర్ల రిక్రూట్మెంట్ అప్పుడు పరీక్ష లేకుండా రెగ్యులర్ చేశారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్టులు ఏఎన్ఎంలు మేల్ హెల్త్ అసిస్టెంట్ల ను డైరెక్ట్ గా రెగ్యులర్ చేశారు. కానీ కాంట్రాక్ట్ ఏఎన్ఎం లో విషయం వరకు వచ్చేసరికి పరీక్ష విధానం పెట్టడం ఇది చాలా అన్యాయం. పరీక్ష విధానం రద్దుచేసి యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభించడం జరిగింది కాంట్రాక్టు ఏఎన్ఎంల జిల్లా ఉపాధ్యక్షులు వెంకటమ్మ తాండూర్ డివిజన్ అధ్యక్షులు శాంత ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి మలమ్మ కవిత రోజా వెంకటమ్మ కోశాధికారి భారతి ప్రధాన కార్యదర్శి సుమలత ప్రచార కార్యదర్శి పుష్ప నిర్మల కే వైదేవి మహదేవి తడితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్



రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైద్రాబాద్ కార్యాలయం నుండి జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు సంబంధిత ఎన్నికల సిబ్బందితో (స్విఫ్ ఆక్టివిట్స్) ఓటరు నమోదు కార్యక్రమం, క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల వివరాలు, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహింస్తున్నారు, జిల్లా నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్. శివలింగయ్య ఉప ఎన్నికల అధికారిణి సుహాసిని, స్విఫ్ నోడల్ అధికారి వినో ద్ కుమార్, తదితురులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను రెగ్యులైజ్ చేయాలని డిమాండ్

- మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన
- మున్సిపల్ కమీషనరుకు వినతిపత్రం అందజేశారు




తాండూరు, ఆగస్టు 16 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాందూర్ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్త మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.బుధవారం తాండూరు మున్సిపల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను, కార్మికులను రెగ్యులైజ్ చేయాలని తాండూరు కార్మికులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మున్సిపల్‌లోని కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులను రెగ్యులైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. కార్మికులను, ఉద్యోగులను రెగ్యులైజ్ చేయడంతో పాటు 11వ పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా పెంచిన వేతనాలు అమలు చేయాలని, 18 మంది కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ షఫీవుల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు గోపాల్, తాండూరు అధ్యక్షులు వీరేశం, ప్రధాన కార్యదర్శి భూపతి, సభ్యులు, శివకుమార్, లాలప్ప, రమేష్,అశోక్, సీహెచ్ అశోక్, శ్రీనివాస్, గోపాల్, మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.

## రేపు సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



కోడంగల్ ఆగష్టు 16, మనం న్యూస్ కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో ఈనెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉందని గౌడసంఘం అధ్యక్షుడు జి.శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం. అశోక్, కోశాధికారి బి.వెంకటయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని గౌడసోదరులతోపాటు, బహుజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## హెడ్ కానిస్టేబుల్ ఎనుముల రాజుకు సేవా పథకం

- అభినందించిన ఐపీఎస్, డిసిపి,అభిషేక్ మోహంతి

బషీరాబాద్ ఆగస్టు 16, మనం న్యూస్: 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన, ఎనుముల రాజు హైదరాబాదులో ఉప్పల్ ట్రాఫిక్ పిఎస్ రాచకొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజు కరోనా టైం లో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లో లో సమయంలో చక్కగా విధులు నిర్వహించి ఉత్తమ సేవలు అందించినందుకు సేవా పథకం ఐపీఎస్ డిసిపి అభిషేక్ మోహంతి, ఉత్తమ సేవ పథకం అందించడం జరిగింది ఈ సేవ పథకం పొందినందుకు మనస్ఫూర్తిగా గ్రామస్తులు అభినందిస్తూ, ఇంకా భవిష్యత్తు సర్వీస్ లో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందిస్తూ మంచి పేరు, ప్రక్యతులు పొంది ఇలాంటివి ఇంకా ఎన్నో ప్రమోషన్ పొందాలని అందరి వాడు అని గుర్తింపు పొందాలని . ఆశీర్వదిస్తూ. అభినందనలు, మరియు బంధుమిత్రులు శుభాకంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంలో హెడ్ కానిస్టేబుల్ రాజు మాట్లాడు తూ కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవ చేయడం మరియు ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో డ్యూటీ పరంగా ఎన్నో సేవలు చేయడం జరిగింది ఈ సేవలను గుర్తించి ఉత్తమ సేవ పథకం మాకు అభినందించినందుకుపై అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను ప్రధాని చేసిన కాంగ్రెస్



సూర్యాపేట, టౌన్ ఆగస్టు 16, మనం న్యూస్: సామాన్య కార్యకర్తను ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, గౌరవం, ప్రజా సేవను చేయాలంటే సరైన వేదిక కాంగ్రెస్ పార్టీనే అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం 19వ వార్డులో 10వ రోజు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ఉద్యమ ద్రోహులకు పదవులను కట్టబెడుతూ అసలైన ఉద్యమకారులను దూరం పెట్టాడని, బిఆర్ఎస్ పార్టీలో పేద ప్రజలకు న్యాయం జరగదని, మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సిఎం కేసిఆర్, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కుటుంబాలకు లాభం జరిగిందే తప్ప పేద, మద్య తరగతుల వారికి జరిగిందేమిలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ గడిలో బానిసలుగా ఉండటం కన్నా ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ కాంగ్రెస్‌లోకి రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మంత్రి చేసిన అభివృద్ధి శూన్యమని ప్రజల మధ్యకు వచ్చే దమ్ములేక కుటుంబ సభ్యులను పంపిస్తున్నాడని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన అనంతరంఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, అర్హులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, లక్ష ఉద్యోగాలు మొదటి సంవత్సరమే భర్తీ చేస్తామని, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను పూర్తిగా అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, శనగాని రాంబాబు, నామ ప్రవీణ్, వెంకన్న, రమేష్, హరి, మధు, తదితరులు పాల్గోన్నారు.

## సంగెం రోడ్డు నిర్మాణ పనులకు రూ.20కోట్లు మంజూరుపై హర్షం



జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 16, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం-నూతనకల్ మండలం సంగెం వరకు రోడ్డు నిర్మాణ పనులకు రూ. 20కోట్లు మంజూరు చేయడం పట్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, ఎర్ర నర్సయ్య, బొడ్డు రామలింగయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



హుజూర్ నగర్, ఆగస్టు 16, మనం న్యూస్; యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణలు ప్రారంభించి మాట్లాడుతూ... సభ్యత్వ నమోదును మండలంలోని అన్ని పాఠశాలలో విజయవంతంగా నిర్వహించామని, విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలపై నిరంతరం యూటీఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లలో ప్రభుత్వం చొరవ తీసుకోని వెంటనే వాటిని చేపట్టాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, పీఆర్సి కమిటీని వెంటనే నియమించి మత్యంతర బృతిని ప్రకటించాలని, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సభ్యులు లక్ష్మీకాంత్, గోవింద శ్రీను, వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, భూషన్‌బాబు, చిక్కుల గోవింద్, జ్యోతి, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజహితమే పరమావధి కావాలి



ఆత్మకూర్(ఎస్), ఆగస్టు 16, (మనం న్యూస్): సమా జహితమే పరమావధిగా జర్నలిస్టులు బాధ్యతాయుత పాత్ర పోషించాలని ఇండిన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజే యూ) జాతీయ ఉపాధ్య క్షులు సయ్యద్ ఇస్మాయిల్ పిలపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని విలేక రుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో మత విద్వే షాలు రెచ్చగొట్టే రాజకీయా లు సాగుతున్నాయని ఉన్మాద చర్యలతో కొన్ని శక్తులు ప్రజల మద్య చిచ్చు పెట్టి శాంతియుత వాతావరణాన్ని హింస వైపు మళ్లించేందుకు కుట్రలు పన్నుతునా నయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ప్రజల్లో చైతన్యం నింపడం కోసం కృషి చేయ లని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల ఇండ్ల సమ స్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జిల్లాల్లో చాలా చోట్ల స్థానిక శాసన సభ్యులు మంత్రులు జర్నలిస్టుల ఇండ్ల సమస్యకు పరిష్కా రం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో భూపతి రాము లు, జలగం మల్లేష్, జంగ జానయ్య, చంద్రశేఖర్, మడ్డి మల్లేష్, సైదులు, వెంకటగిరి, కృష్ణ, జల్ల రాములు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి



గరిడేపల్లి, ఆగస్టు 16, మనం న్యూస్: సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడమ కాలువ పరిధిలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలుపైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, ఈ వారంలో నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గసభ్యులు యడ్లఅంజిరెడ్డి, కడియాల అప్పయ్య, నాగయ్య, శ్రీనివాస్, వెంకన్న, ఆంజనేయులు, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో బహుజన భూములు దోచుకుంటే సహించం



పాలకీడు, ఆగస్టు 16, మనం న్యూస్: మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన పల్లె దవాఖాణ స్థలాన్ని అభివృద్ధి పేరుతో భూములు దోచుకుంటే సహించేది లేదని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి బహుజన సమాజ్ పార్టీ అడ్డుపడదు కానీ అభివృద్ధి పేరుతో అరాచకాలు, దళితుల భూములు గుంజుకుంటే సహించేది లేదని గ్రామంలో సర్వే నెంబర్ 103లో 2గుంటల ప్రభుత్వ భూమిలో పల్లె దవాఖాణ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి మంగళవారం మగ్గు పోసి పనులు ప్రారంభించారని గత కొన్ని సంవత్సరాలుగా దళితుల అధీనంలోని ప్రభుత్వ భూమిలో పల్లె దవాఖాణ ఎల్లా కడతారని ప్రశ్నిస్తూ ఆ స్థలంలో వారికి ఇండ్ల స్థలాలను, కమ్యూనిటీ హాల్‌కి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో జరిగే సీఎం సభను విజయవంతం చేయండి



తుంగతుర్తి, ఆగస్టు 16, (మనం న్యూస్): తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం ఈనెల 20వ తేదిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సూర్యాపేట కలెక్టరేట్ ఆఫీసు, ఎస్పీ ఆఫీస్, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. తుంగతుర్తి మండలానికి జన సమీకరణ కోసం నాలుగు వేల మందిని సమీకరించుకొని కార్యకర్తలు ఈసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొంగరి శ్రీను, పులుసు వెంకటనారాయణగౌడ్, దుర్గయ్య, రాములు, వెంకటేశ్వర్లు, రమేష్, రవికుమార్, సాయికిరణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రించేందుకే కార్డన్ సర్చ్

- సీఐ రామలింగారెడ్డి
- 1ఆటో, 46ద్విచక్ర వాహనాలు సీజ్



హుజూర్‌నగర్, ఆగస్టు 16, మనంన్యూస్: నేరాలను నియంత్రిం చేందుకే పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు కార్డన్‌సర్చ్ నిర్వహించినట్లు సీఐ రామలింగారెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో బుధవారం తెల్లవారుజామున సీఐ రామలింగారెడ్డి, 7మండలాల ఎస్ఐల నేతృత్వంలో పోలీసులు కార్డన్‌సర్చ్‌ను నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలు, 1ఆటోను సీజ్ చేసి వాటిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ రామలింగారెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల పూర్తిస్థాయి అవగాహణ కలిగి ఉండాలని, గంజాయి మాధకద్రవ్యాల వలన జరిగే నష్టలను వివరించి మీ ప్రాంతాలలో కొత్తవ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇటీవల పట్టణంలో తాళాలు వేసి ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ దాడులలో 7 మండలాల ఎస్ఐలు, 55మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 16, (మనం న్యూస్): సూర్యా పేట లో ఈనెల 20న జరిగే సీఎం కేసీఆర్ ప్రగతి నివేధిక సభను విజ యవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండ గాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు అన్నారు. బుధవారం అర్వప ల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ ప్రారంభిం చి, ఆనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో బీ ఆర్ఎస్ మండల నాయకులు మొరిశెట్టి ఉపేందర్, వల్లపు గంగయ్య, బొడ్డు రామలింగయ్య, బైరబోయిన రామలింగయ్య, పొట్టే పాక సైదులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదతరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగించుకోవాలి



సూర్యాపేట టౌన్ 16, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ అన్నారు. బుధవారం గాజుల మొల్కాపురం గ్రామానికి చెందిన షేక్ రషీద్ ఇటివల రోడ్డు ప్రమాదంలో చేయి విరగడంతో గతంలో బిజెపి ఏర్పాటు చేసిన క్యాంపులో ఉచితంగా ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరాడు, ఈ పథక ం ద్వారా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుం డటంతో నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సను ఉచితంగా పొందాలని కోరారు. అవగాహ నలేని వారు స్థానికంగా ఉన్న బిజెపి నాయకులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## లెప్రెసిటి కేసుల కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రోగ్రాం అధికారి

తిరుమలగిరి ఆగస్టు 16, మనం న్యూస్: మండల ప్రాథమిక ఆరో గ్య కేంద్రం పరిధిలో ఈ నెల 31 వరకు నిర్వహించే లెప్రెసిటి కేసుల డిక్టే టెక్షన్ క్యాంపెన్ ఎల్సిడివి కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం అధికారి డా. చంద్ర శేఖర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బం దిని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి ఆశ కార్య కర్తలచే ప్రతి కుటుంబ సభ్యులకు శరీరంపై ఏలాంటి స్పర్శలేని మచ్చలను గుర్తించి వారికి ఎండిటి ద్వారా వైద్యం అందించే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. గ్రామానికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని, కుష్టువ్యాధిని సకాలంలో గుర్తిస్తే అంగవైఖల్యం ఏర్పడకుండాచూడవచ్చునని పేర్కొన్నారు. ఆయన వెంటడా. మల్లెల మదన, సిహెచ్ఓ బిచ్చునాయక్, డిడిపిఎం థామస్ ప్రసాద్, సురేష్, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో కలిసి నాట్లు వేసిన చైర్ పర్సన్



తిరుమలగిరి, ఆగస్టు 16, మనం న్యూస్: మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామంలో కూలీలతో కలిసి బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## పేకాట, మద్యానికి అడ్డాలుగా విద్యాలయాలు



నడిగుడెం, ఆగస్టు 16, మనం న్యూస్: విద్యాలయాలను దేవాలయాలుగా భావించే పాఠశాలలో కొందరు ఆకతాయి యువకులు అర్ధ రాత్రి వరకు పాఠశాల, సెగ్రిరిగేషన్ షెడ్,రైతు వేదికల్లో మధ్యం సేవిస్తు ప్రభుత్వ పాఠ శాలలను మందు త్రాగడానికి, పేకాటకు అడ్డాలుగా మార్చుకుంటున్నారు. మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పేకాట ఆడుతూ, మరోపక్క మ ద్యం సేవించి మందు బాటిళ్లను ద్వంసం చేయడం వల్ల గాజు పెంకలు గుచ్చుకుని విద్యార్థులకు గాయాల బారిన పడుతున్నారు. సంబంధిత విద్యాధికారులు గ్రామపె ద్దలు పట్టించుకోకపోవ డంతో ఆకతాయి మూక పాఠశాలల్లో మద్యం సేవించి, సిగెరేట్లతో పాటు గుట్కా, మదాక ద్రవ్యాలను సైతం ఉపయోగిస్తున్నారని, పేరు చెప్పేందుకు ఇష్టపడని విద్యార్థులు విలేకరులకు సమాచారం చేరవేశారు. పాఠశాల యాజమాన్యం చూసి చూడనట్లుగా విద్యార్థులలో క్రమశిక్షణలోపిస్తుందని, మత్తుకు బానిసలై సమాజానికి హని కల్గిస్తారని, అలాంటివాటిని ముందే పసిగట్టి విద్యా వ్యవస్థలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి, ఇలాంటి వాటి పట్ల అవగాహన కూడా కల్పించాలని పలువురు తల్లిదండ్రులు కొరుతున్నారు.

## పేదల డాక్టర్ దేవదాస్ మృతి బాధాకరం

- దేవదాస్ మృతి పట్ల సీపీఎం నివాళులు



హుజూర్ నగర్, ఆగస్టు 16, మనంన్యూస్: నిరుపేదల డాక్టర్‌గా పేరుపొందిన కొంగర దేవదాస్ మృతి బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి నాగారపు పాండు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో 35 సంవత్సరాలకుపైగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిరుపేదలకు వైద్యసేవలందించిన గొప్పవ్యక్తి కొంగర దేవదాస్ బుధవారం విజయవాడలో మృతి చెందగా హుజూర్‌నగర్ పట్టణ సీపీఎం నాయకులు విజయవాడలో జరిగిన దేవదాస్ అంతిమయాత్రలో పాల్గొని ఘననివాళులర్పించారు. దేవదాస్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి వర్ధంతి



కరీంనగర్, ఆగస్టు 16, (మనం న్యూస్): దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక 18వ డివిజన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి, 39వ బూత్ అధ్యక్షులు దుర్గం ఆంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు ఓల్లాజీ వెంకటస్వామి, ఎం.డి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్



వీణవంక, ఆగస్టు 16, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని గొప్పలు చెప్పి ఇంతవరకు హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలోగల అర్హులైన లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయిం చలేదని, సరికొత్తగా గృహలక్ష్మి పథకంతో రాష్ట్రప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్‌హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో గెలిచిన స్థానిక శాసనసభ్యులు ఈటల రాజేందర్ నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లు మంజూరుచేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందజేయాలని లేని ఎడల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఆక్రమిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చదువు జైపాల్‌రెడ్డి, జున్నూతుల మధుకర్‌రెడ్డి, పైడి కుమార్‌లు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుంది కేసీఆర్ ప్రభుత్వమే

- హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



వీణవంక, ఆగస్టు 16, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రజలు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అప్పటి ఆంధ్రపాలకులు తెలంగాణను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించారని, రాష్ట్రంలోని సహజవనరులను కొల్లగట్టారని వారి పెత్తనాన్ని నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కెసీఆర్ తన జీవితాన్నే ఫణంగా పెట్టి దీక్ష చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధిం చి ముఖ్యమంత్రిగా కెసీఆర్ బాధ్యతలు తీసుకొని రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయాలతో అభివృద్ధి చేశారని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణను తీర్చి దిద్దుతున్న ఘనత సీఎం కెసీఆర్ కే దక్కుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృ ద్ధికి ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ కు పట్టం కడుతారని అన్నారు. ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి కోట్లాది రూపాయల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్నీ విధాల అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా కౌశిక్‌రెడ్డి వెంటనే పరి ష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ప్రజా సేవే ధ్యేయంగా పని చేస్తున్న కౌశిక్‌రెడ్డికి ప్రజల ఆదరణ ఎంతో ఉందని, ప్రజల మద్దతుతోనే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కౌశిక్‌రెడ్డి గెలుపు తథ్యమని అన్నారు.

## నూతన విశ్వనాథ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు

- ఆలయ ఇవో రవి

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 16 (మనం న్యూస్): మంచిర్యాల విశ్వనాథ ఆలయం నూతన దేవాలయ సముదాయం నిర్మాణానికి కోటి 97 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ముక్త రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ స్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ విశ్వనాథస్వామి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాలు, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలు గత అరవై సంవత్సరాల కిందట నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఆలయాలు శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపోతుండటం వల్ల దేవాలయాలు పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ సర్వే నిర్వహించి సర్వశ్రేయో నిధి నుండి కోటి 97 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. వీటి ద్వారా పునర్నిర్మాణ కార్యక్రమం కోసం త్వరలో టెండరు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ సముదాయ పనుల పునర్ నిర్మాణ పనులను కాంటాక్టర్‌కు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కృషితో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ

పెద్దపల్లి, ఆగస్టు 16, (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా మంజూరు చేసిన హెల్త్ కార్డులను న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహా మండలి సభ్యులు,సీనియర్ న్యాయవాది పి.వి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులకు హెల్త్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల హెల్త్ కార్డులు ప్రతి న్యాయవాదికి 2 లక్షల రూపాయల వైద్య సౌకర్యాల సదుపాయం ఉంటుందని,రాబోయే రోజుల్లో 5 లక్షల రూపాయల వైద్య సదుపాయం కల్పించేందుకు న్యాయవాదుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్,ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్,ఉపాధ్యక్షులు డివి యస్ మూర్తి,న్యాయవాదులు టి.హనుమాన్ సింగ్,కోరేపు కుమారస్వామి,కే శ్రీనివాస్,జి.మోహన్‌రెడ్డి,దూడం ఆంజనేయులు,సాముల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి




కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 16, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండరని అందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కాంట్రాక్టు ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ముందు ఎఎన్ఎంలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చి సేవలు చేసిన ఏఎన్ఎంల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా 1520 పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయడం సిగ్గుచేటన్నారు. 20 సంవత్సరాలుగా అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రజలకు సేవలు అందిస్తున్న వీరిని కాదని నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గమని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా పలు దఫాలుగా తమ సమస్యలు పరిష్కరించాలని రెగ్యులర్ చేయాలని ప్రజా ప్రతినిధులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతులు సమర్పించిన ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదన్నారు. వెంటనే కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, డైలీ వైస్ ఉద్యోగాలు ఉండవని స్పష్టంగా ప్రకటించిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎంల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఎన్ఎంలు చేసే ఆందోళన పోరాటాలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సిపిఎం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## మోకాలి మార్పిడిలో రోబోటిక్ సర్జరీలతో మెరుగైన ఫలితాలు

- డాక్టర్ సునీల్ దాచేపల్లి




కరీంనగర్, ఆగస్టు 16, (మనం న్యూస్): ఎలాంటి కత్తిగాట్లు లేకుండా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో వచ్చిన రోబోటిక్ సర్జరీల సక్సెస్ రేటు బాగుందని మోకాలి మార్పిడి చికిత్సకు రోబోటిక్ సర్జరీ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు చెందిన సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్మెంట్, ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి తెలిపారు. బుధవారం నగరంలోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థోపెడిక్ సర్జరీల అభ్యున్నతిలో రోబోరిక్ మోకాలి మార్పిడికి శస్త్ర చికిత్స ఉత్తమ పురోగతిగా పరగణించబడుతుందన్నారు. సాధారణ పద్ధతుల్లో చేసే సర్జరీతో పోల్చితే రోబోటిక్ సర్జరీలు చాలా సున్నితంగా ఉన్నాయని పేర్కొన్నారు. కోత లేనందున నామమాత్రపు రక్తస్రావమే ఉంటుందని, నొప్పి కూడా తక్కువని ఇన్ఫెక్షన్స్ దాదాపు ఉండవని వివరించారు. ఇన్ఫెక్షన్స్ లేనప్పుడు రోగికి ఇతర దుష్ప్రభావాలు, అనారోగ్య సమస్యలు రావు అని తెలిపారు. మూడు నెలల్లో వంద రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీలు విజయవంతం చేసినట్లు సునీల్ తెలిపారు. సర్జరీ తరువాత మూడు గంటల్లో నడుస్తారని, మూడు రోజుల్లోనే రోగులు డిశ్చార్జి అయ్యారని తెలిపారు. రోబో సర్జరీలకు విదేశాల్లో కంటే ఇండియాలో తక్కువ ఖర్చు అవుతుందన్నారు. విదేశీ అనుపత్రులతో పోలిస్తే హైదరాబాద్లో రోబోటిక్ మోకాలి మార్పిడి చేయించుకోవడానికి విదేశీయుల నుండి రోగులు వస్తున్నారని, హైదరాబాద్ మెడికల్ టూరిజంగా మారిందని అన్నారు. ఇండియా వైద్యంపై విదేశీయులకు నమ్మకం పెరిగిందన్నారు. ప్రముఖ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ సునీల్ కరీంనగర్లోని యశోద ఆసుపత్రిలో ప్రతి మూడవ మంగళవారం రోగులకోసం స్క్రీనింగ్ ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులకు అవసరమైన చికిత్స అందించడం కోసం తన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని మోకాళ్ల నొప్పులకు సర్జరీ అవసరం లేదని తెలిపిన ఆయన, అర్హులకు నొప్పులు మొదటి రెండు దశలను ముందులు, ఇంజెక్షన్లతో నయం చేయవచ్చని చెప్పారు. నాణ్యమైన జీవితాన్ని గడపడానికి సాధారణ పనులను చేయలేనప్పుడు మాత్రమే మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవాలని సూచించారు. అర్థరైటిస్ నొప్పులను నివారించడానికి ప్రజలు క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాలని ఆయన అన్నారు. మోకాళ్ల నొప్పులకు పెయిన్ కిల్లర్స్ వాడవద్దని, అది మూత్రపిండాలపై ప్రభావం చూపుతుందని ప్రజలకు సూచించారు. ఇటీవల సుల్తానాబాద్‌కు చెందిన ఆకుల రాజేశ్వరి (71) అనే మహిళకు వైద్యుడు రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయగా, మోకాళ్ల మార్పిడి తర్వాత ఎలాంటి నొప్పులు లేవని, హాయిగా నడుస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి ప్రాంతాల నుంచి మోకాళ్ల నొప్పులతో ఎక్కువగా వస్తున్నారని తెలిపారు. యశోదలో తన అధ్వర్యంలో మోకాళ్ళ మార్పిడికి రోబోటిక్ స్టోర్ ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల విచారణ పారదర్శకంగా ఉండాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి




రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 16, (మనం న్యూస్): గృహలక్ష్మి దరఖాస్తులపై విచారణ పారదర్శకంగా చేసి ఇండ్లు లేని, పూరి గుడిసెల్లో ఉండే అత్యంత పేదలను మాత్రమే పథకం అర్హులుగా తేల్చాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమీకృతజిల్లా కార్యాలయాల సముదాయం నుండి గృహలక్ష్మి పథకం దరఖాస్తుల వెరిఫికేషన్, హరిత హరం ప్లాంటేషన్, మొక్కల సంరక్షణపై అన్ని మండలాల తహశీల్దార్‌లు, ఎంపిడివోలు , మున్సిపల్ కమిషనర్ లు, విచారణ బృందాల సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హుల జాబితా రూపకల్పనలో పాటించాల్సిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో 20, 375 గహలక్ష్మి' దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. మొదటి విడతలో జిల్లాకు ప్రభుత్వం 6వేల300 ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లో 3 వేల ఇండ్లకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినట్టు తెలిపారు. మహిళ, వితంతువు పేరు మీద మంజూరు అవుతుందని, లబ్ధిదారులు నచ్చిన విధంగా ఇంటిని కట్టుకోవచ్చని వివరించారు. స్థానికంగా ఉంటేనే అర్హులుగా ఎంపిక చేయాలన్నారు. దరఖాస్తులను గ్రామ, మున్సిపాలిటీ పరిధిలోనీ వార్డుల్లో క్షుణ్ణంగా పరిశీలించేందుకు బృందాలను ఏర్పాటు చేసామని ఆయన చెప్పారు. లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డ్ ఉండాలని, ఇప్పటికే ఆర్సీసీ రూఫ్ ఇల్లు ఉన్నవారు, జీవో 59 కింద లబ్ధి పొందినవారు, ప్రాసెస్‌లో ఉన్న వారు అర్హులు కారని స్పష్టంచేశారు. దళిత బంధు, ఎంబిసి గ్రాంట్ పొందిన వారు మొదటి ప్రాధాన్యత జాబితాలో ఎంపిక చేయవద్దని చెప్పారు. బృందాలు వెంటనే వెరిఫికేషన్ చేపట్టి ఈ నెల 20వ తేదీ నాటికి విచారణ పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రక్రియ పారదర్శకంగా, పొరపాట్లకు, మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. జాబితాలో ఏ ఒక్కరైనా తప్పుగా ఎంపిక చేసినట్లు ఆరోపణలు వస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహలక్ష్మి పథకంకు అర్హులుగా గుర్తించిన వారికి సంబంధించి ఫోటోగ్రఫీ, జియో కో ఆర్డినేట్స్ తీసుకోవాలని చెప్పారు. అర్హుల జాబితాలోని ఇండ్లు లేని, గుంట కూడా భూమిలేని ,కచ్చా , గుడిసె లో నివసిస్తున్న అత్యంత పేదలను మాత్రమే మొదటి ప్రాధాన్యత కింద మొదటి విడత లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అర్హుల జాబితాను గ్రామ సభలో ప్రదర్శించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో సమన్వయం చేస్తారన్నారు. తెలంగాణ కు హరిత హరం కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య, జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కెసీఆర్ ప్రభుత్వం

- బిజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



వీణవంక, ఆగస్టు 16, (మనంన్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని భారతీయజనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కష్ణారెడ్డి అన్నారు. బుధవారం బిజేపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండలంలోని నర్సింగాపూర్,వల్భాపూర్ గ్రామాల లో బిజేపి పల్లె బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వివిధ గ్రామాల్లో పర్యటించి రాష్ట్రప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేస్తున్న పథకాలకు సంబంధించి అర్హులైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే సంక్షేమ కార్యక్రమాలకు ప్రధాన ఆధారమైన రేషన్‌కార్డులను అందించకుండ ఇన్నేళ్లుగా ప్రజలనుమోసం చేస్తుందన్నారు. కెసీఆర్ ప్రభుత్వం ప్రకటించే పథకాలకు అర్హతలు కలిగియుండి, కావల్సిన ఆధారాలు సమర్పించినా పథకాలు సక్రమంగా అమలు చేయలేని దుస్థితిలో రాష్ట్రప్రభుత్వం ఉండడం సిగ్గు చేటు అన్నారు. డబుల్‌బెడ్‌రూంఇండ్లు, దళితబంధు,బీసీబంధు, గృహలక్ష్మి లాంటి అనేక పథకాలు ఉన్నాయని అన్నారు. కెసీఆర్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజలందరికి న్యాయం జరుగాలనే ఉద్దేశంతో పల్లె బాట/బస్తీబాట కార్యక్రమంతో బిజేపి ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన సంక్షేమపథకాల అర్హులు, లబ్ధిదారులతో జిల్లాలోని అన్నీ ఎంఆర్వో కార్యాలయాల ఎదుట నేడు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహరాజు, నియోజకవర్గ కన్వీనర్ గౌతమ్‌రెడ్డి, ఐటి సెల్ కన్వీనర్ వినోద్‌కుమార్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, నాయకులు రవీందర్, దేవేందర్‌రావు, రాజమల్లుగౌడ్, సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ సంస్మరణ సభకు రసమయికి ఆహ్వానం



తిమ్మాపూర్, ఆగస్టు 16, (మనం న్యూస్): కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో ఈ నెల 26న నిర్వహించే ప్రజాయుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభకు హాజరు కావాలని కోరుతూ బుధవారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్‌ను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రతినిధులు ఆహ్వానించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రసమయిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు రసమయిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.కిషన్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేవెల్లి తిరుపతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మీసాల మల్లిక్, బలరాం నాయక్, నాయకులు కనకం సమ్మయ్య, కొడిముంజ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల విచారణ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 16, (మనం న్యూస్): గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన విచారణ ప్రక్రియను బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూమి ఉండి, ఇల్లు కట్టుకొనే స్థోమత లేని పేద వారినిగుర్తించి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులకు సూ చించారు. వారి ఆర్థిక స్తోమతను పూర్తి స్థాయిలో గుర్తించి, అర్హు లకు న్యాయం చేయాలని తెలిపారు.

## దేశ ప్రగతిలో వాజ్‌పేయి క్రియాశీలక పాత్ర



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 16, (మనం న్యూస్): దివం గత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ తన పాలనలో దేశ పురోగతి, అభివృద్ధిపై చెరగని ముద్ర వేసి, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించారని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ వర్ధంతి కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశం ప్రగతి వైపు పరిగెత్తడానికి, అనేక రంగాలను అభివృద్ధి వైపు తీసుకు వెళ్లడానికి వాజ్‌పేయీ ఎంతో కృషి చేశారన్నారు. నిజమైన రాజనీతిజ్ఞుడు, ప్రజాకర్షణగల వక్త, దార్శనికత కలిగిన నాయకుడన్నారు. దేశం కోసమే పుట్టిన మహా నుభావులు ఎందరో ఉన్నారని, దేశమే జీవితం అనుకుని, దేశ హితం కోసం ఆలోచన చేసిన గొప్ప రాజకీయ యోధుడు వాజ్ పేయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్, నాయకులు తూముల శ్రీనివాస్, దేవేందర్ రావు, మోడెపు వినయ్, గంగిశెట్టి ప్రభాకర్, కొలిపాక శ్రీనివాస్, రావుల వేణు, సబ్బని రమేష్, శశిధర్, పోతుల సంజీవ్, యాళ్ళ సంజీవరెడ్డి, చైతన్య రెడ్డి, బొరగాల సారయ్య, వొడ్నాల విజయ్, భాస్కర్ యాదవ్, మొలుగూరి నాగరాజు, కేశవ్, రాజు, కొమ్ముల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు కార్యక్రమం పారదర్శకంగా జరుగుతోంది

- మార్పులు చేర్పులుకు సంబంధించి బిఎల్ఎలతోనే నిర్వహించాలి
- క్లైయిమ్‌ల మీద విచారణ, మార్పులు చేర్పులు తగిన డాక్యుమెంట్లు తో చేయడం జరుగుతోంది
- ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని మండల స్థాయి,నియోజక వర్గ స్థాయిలో అధికారులు పర్యవేక్షిస్తున్నారు
- జాయింట్ కలెక్టర్





చిత్తూరు,ఆగస్టు 16, మనం న్యూస్ : ఓటర్ల నమోదు కార్యక్రమం పారదర్శకంగా జరుగుతోందని, ఒదుకోసంక్షేత్రస్థాయి,మండల స్థాయి, అధికారులను నియమించడం జరిగిందని,బి ఎల్ ఏ లు క్షేత్రస్థా యిలో పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరం లో రాజకీయ పార్టీలకుసంబంధించిన ప్రతిని ధుల తో ఓటర్ల మార్పులు చేర్పుల ప్రక్రియకు సంబంధించి సమావేశం డిఆర్ఓఎన్. రాజశేఖర్‌తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని పార్టీలు ఇప్పటికే బి ఎల్ ఏ లను నియమించు కోవడం జరిగిందని ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు సంబంధించిన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి లో బిఎల్వోలు పనిచేస్తున్నారని అదే విధంగా మండల స్థాయి నియోజకవర్గ స్థాయి అధికారులను పర్యవేక్షణ కోసం నియమించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియ దాదాపు 45 శాతం పూర్తి అయిం దని వేగవంతంగా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ కార్యక్రమం ఆఫ్ లైన్ విధానంలో జరుగుతో ందని తర్వాత ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియ లో ప్రధానంగా సపోర్టెడ్ డాక్యు మెంట్లు వచ్చిన తర్వాత నేనిర్వహించడంజరుగుతుందని మార్పులు చేర్పులు విషయం లో బి ఎల్ ఏ లు బి ఎల్ ఓ లతో కలిసి నిర్వహిస్తున్నారన న్నారు. ఎక్కడ ఇటు వంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనేస్పందించడం జరుగుతుందనన్నారు. తొలగింపులు జరగాలంటే తప్పనిసరిగా వారికి సమాచారం అందజేయడం జరుగుతుందని అంటూ ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు విషయంలో ఎటువంటి అజాగ్రత్తలు ఉండవనన్నారు. ఇంకా ఏవైనా సమాచారాలు అవసరం అయితే ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా కూడా పరిశీలిం చుకోవచ్చుననన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి తరపున లోకనాథన్, భాస్కర్, సిపిఐ నాగరాజన్, సిపిఎం సురేంద్ర, కాంగ్రెస్ నుంచి పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, వైఎస్ఆర్సిపి నుంచి ఉదయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి ముందు డోర్ నంబర్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయండి

- తిరుపతి ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 16, మనం న్యూస్: నగరం లోని ప్రతి ఇంటి ముందు ఎన్నికల డోర్ నంబర్, మునిసిపల్ డోర్ నంబర్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని ఎన్నికల అధికారులను తిరుపతి ఎన్నికల ఓటర్ నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అదేశించారు. ఓటర్ల జాబితా పై నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వే, ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చిన సలహాలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీకి ఇంటింటి సర్వే పూర్తి అవుతుందన్నారు. బి.ఎల్. ఓ లు, బి.ఎల్. ఏ లతో కలసి సర్వే పక్కగా చేస్తున్నారని అన్నారు. మీకు ఎటువంటి అను మానాలు ఉన్న తమ అధికారులను కలసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. నగరంలో అన్ని ఇండ్ల వద్ద ఇప్పటికే ఎన్నికల డోర్ నంబర్, మునిసిపల్ డోర్ నంబర్లను వేశారన్నారు. వాటిని ఇంకా స్పష్టంగా కనిపించేలా పెయింట్ తో వేయించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, తహశీల్దార్ వెంకటరమణ, డి.టి. జీవన్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మండల మహిళ సమైక్య సర్వసభ్య సమావేశం

- 2022-2023 ఆర్థిక ఆదాయం రూ.20.17 లక్షలు
- మండల మహిళ సమైక్య అధ్యక్షురాలుగా తరంగిణి




చంద్రగిరి, ఆగస్టు 16, మనం న్యూస్ : 2022-2023 సంకి ఆర్థిక ఆదాయం రూ20.17 లక్షలు మండల మహిళ సమాఖ్య తెలిపారు. బుధవారం స్థానిక మండల మహిళా సమైక్య కార్యాల యంలో మండల మహిళా సమైక్య, మరియు పొదుపు సంఘాల లీడర్లు సమావేశం ఐబి డిపిఎం మాధవి అధ్యక్షతన జరిగింది. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ మహిళ సంఘం సభ్యులు వారి గ్రూపు లీడర్లు ప్రతి సంవత్సరం మారాలని కానీ పక్షంలో రెండేళ్లకు తప్పనిసరిగా మారాలని మహిళా సంఘ లీడర్లకు సూచించారు. ఈ సమావేశంలో మహిళా సంఘ లీడర్లు కలిసి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా తరంగిణి ఎన్నుకు న్నారు. మండల మహిళ సమాఖ్య పాలకవర్గ సభ్యులు 12 మంది ఎన్నుకున్నారు. అదేవిధంగా అధికారులను 5 మందిని ఎన్నుకు న్నారు. ఈ క్రమంలో టాటా క్యాన్సర్ హాస్పిటల్ వారిచే మహిళ లకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సరిత, సిసిలు ఆశా, ధనంజయ, గిరి, సుధాకర్, అరుణ, శ్రీనిధి మేనేజర్ సురేష్, సమైక్య అకౌంటెంట్ జమీల, మండల సమైక్య పరిధిలోని 52 గ్రామ సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## తిరుపతిలోని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

- టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి



తిరుపతి, ఆగస్టు 16, మనం న్యూస్: తిరుపతి నగరపాలక సంస్థలో టీటీడీ చేపడుతున్న అభివృద్ధి పనులపై టీటీడీ చైర్మన్ భూమన కరుణా కర రెడ్డి బుధవారం మునిసిపల్ కార్యాలయంలో టీటీడీ, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ లతో కలిసి సమీక్షించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ నగరంలో జరుగుతున్న పనుల వివరాలను చైర్మెన్ భూమన దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ టీటీడీ నిర్వహణలో ఉన్న 13 ప్రధాన రోడ్ల ఆధునీకరణ, డ్రైన్లు, ఫుట్ పాత్ ల నిర్మాణం, ఇతర మరమ్మతులు వంటి అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులకు గానూ 31 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం వెంటనే అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. వీటికి టీటీడీ పాలక మండలి తొలి సమావేశంలో అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా వారం రోజుల్లోపే యుద్ధ ప్రాతిపదికన హైమాస్ట్ లైట్స్ వేయాలని టీటీడీ అధికారులకు భూమన సూచనలు జారీ చేసారు. ఏఐఆర్ బైపాస్ రోడ్డులో వరదనీరు నిలవకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. చెర్లోపల్లి నుంచి చిత్తూరు, నాయుడుపేట 150 అడుగుల హైవే రోడ్డును అనుసంధానం చేస్తూ వకుళామాత ఆలయం వరకు ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకోసం ముఖ్యంగా భూసేకరణతో పాటు టెండర్ల ప్రక్రియ, ఇతర సాంకేతిక అవరోధాలను అధిగమిచాలని సూచించారు. శ్రీనివాస కళ్యాణ మండపాలు వద్ద ఆర్చిని తొలగిస్తూ, పూర్తి స్థాయిలో ఆధునీకరించాలని, రాకపోకలకు వీలుగా రెండు పెద్ద గేట్లను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా శ్రీనివాస కల్యాణ మండపాల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఇక్కడి డ్రైన్లనూ ఆధునీకరి ంచి, వరద నీరు పొంగకుండా చర్యలు చేపట్టాలని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులను భూమన ఆదేశించారు. గోవిందరాజ స్వామి కళాశాల చుట్టూ డ్రైన్లు అస్థవ్యస్థంగా కాకుండా, డ్రైన్ వ్యవస్థను మెరుగు పరచాల న్నారు. ఇందులో భాగంగా టీటీడీ, మునిసిపల్ ఇంజినీర్లు సంయుక్తంగా పరిశీలన చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. కొత్తగా చేపట్టనున్న కేటీ రోడ్ ఆధునీకరణ పనుల విషయంలో ముందస్తుగా డెక్ లను ఏర్పాటు చేస్తామని భూమన దృష్టికి టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు తీసుకొచ్చారు. దీనివల్ల వేసిన రోడ్లను, ఫుట్ పాత్ లను పదేపదే పగులగొట్టడం, గుంతలు తీయడం వంటి అవసరాలు తలెత్తకుండా ఉంటాయని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాసం సముదాయం వద్ద ఉన్న అండర్ పాస్ ను శ్రీనివాసం సముదాయం వరకూ పొడిగించాలని, అదేవిధంగా శ్రీనివాసం సముదాయానికి దగ్గరలో శ్రీనివాససేతు వారధి ల్యాండింగ్ ఉన్న కారణంగా ప్రమాదాల నివారణ చర్యల కింద శ్రీనివాసం సముదాయం ప్రధాన గేట్ ను మార్పు చేస్తూ, మరొక కొత్త గేట్ ను ఏర్పాటు చేయా లన్నారు. ఇందుకోసం 4.5 కోట్ల రూపాయలు మంజూరైనట్టు భూమన చెప్పారు. రామానుజం సర్కిల్ వద్ద ఇప్పుడున్న చోటే భారీ సైజుతో రామానుజం వారి మరో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానముల చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆదేశించారు. ఈ సమావేసంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, టీటీడీ సాంకేతిక సలహాదారు రామచంద్రా రెడ్డి, సీఈ నాగేశ్వర రావు, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఏసి సునీత, డిసి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి జీవితం అందరికీ ఆదర్శం

- శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్




శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ముఖ్యులు, మాజీ ప్రధాన మంత్రి,భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అయన కు ఘన నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అటల్ బిహార్ వాజ్ పేయి రాజకీయ జీవితం, నిజ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నా రు. మచ్చలేని మహానాయకుడుగా, అజాతశత్రువుగా, ప్రధానమంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు.జాతీయ రహదారులు నిర్మించ డంలో ఆయన ఎంతో కృషి చేశారు అని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ఏ విధంగా ఉండాలో అని అనుకొన్నారో దానిని ప్రధాన మంత్రి నరేం ద్ర మోడీ ఆచరించి ఆయన ఆశయాలను నెరవేరుస్తూ నిజమైన ఘన నివాళులు అర్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమా, కో కన్వీనర్ మేళాగారం. సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టణ అధ్య క్షులు గరికపాటి రమేష్ బాబు, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, సీనియర్ నాయకులు సొట్ట కుమార్, కుప్పా ప్రసాద్, కొండే టి గోపాల్, కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్,ఇమిడి సెట్టి మోహ న్ రావు, ఎస్ వి రమణ, మోహన్ రావు, పగడాల ప్రతాప్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో వసతులు కల్పనపై దృష్టి పెట్టండి

- రామచంద్రారెడ్డి



తిరుపతిటౌన్, ఆగష్టు 16, మనం న్యూస్: జగనన్న కాలనీల్లో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని, మంజూరైన గృహాలు పెండింగ్ లేకుం డా పురోగతిలో వుండాలని, క్షేత్రస్థాయి ఇబ్బందులు తెలియజేయాలని గృహనిర్మాణ సంస్థ ఓ.ఎస్.డి. రామంచంద్రా రెడ్డి సూచించారు. బుధవా రం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలో గృహనిర్మాణలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గృహనిర్మాణ సంస్థ ఓ.ఎస్.డి. రామంచంద్రా రెడ్డి ఎం.పి.డి.ఓ.లతో, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఓ.ఎస్.డి. రామంచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే గృహాలు నిర్మించుకున్న వారు తప్పనిసరి ఇళ్ళల్లో వెస్ట్ వాటర్ వెళ్ళడానికి సోక్ పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జగనన్న కాలనీల్లో వసతులు విద్యుత్, నిర్మాణాలకు నీటిసదుపాయం, బిల్డింగ్ మెటీరియల్ అందుబా టులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కేటగిరి 3 ఆప్షన్ లబ్దిదారుల గృహాల కాంట్రాక్టర్ పురోగతి జరిగిన వెంటనే స్టేజ్ వైజ్ బిల్లులు అప్‌లోడ్ చేయాలనీ సూచించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులువున్న వాటిని తెలియజేయాలని ప్రతి శనివారం అక్కడికి వెళ్లి పరిష్కరించడానికి రానున్నామని అన్నారు. గృహనిర్మాణాల ప్రాధాన్యత వివరించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలని నరేగా లో 90 రోజుల పనిదినాల మొత్తాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వారిగా పురోగతి సమీక్షించి పలు సూచనలు చేసారు. ఈ సమీక్ష లో పిడి హౌసింగ్ వెంకటేశ్వర రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ విజయకుమార్ , అన్నిమండలాల ఎం.పి.డి.ఓ లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామకుప్పం సబ్ ఇన్‌స్పెక్టర్‌ని కలిసిన కళ్యాణ్ ఫౌండేషన్ అధినేత

కుప్పం, ఆగస్టు 16, మనం న్యూస్: రామకుప్పం మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కళ్యాణ్ ఫౌండే షన్ సొసైటీ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ .ఈ సందర్భ ంగా పవన్ కళ్యా ణ్ ఎస్ఐతో తమ ఫౌండేషన్ యొక్క కార్యక్రమాల గురించి తెలిపా రు. తరువాత ఎస్ఐకి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి వచ్చినందుకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యుడు అశోక్ పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలతో ఫ్యాన్‌కు ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

- భర్తే కారణం అంటున్న కుటుంబ సభ్యులు



బంగారుపాలెం, ఆగస్ట్ 16, మనం న్యూస్ : బంగా రుపాలి మండలంలోని తగ్గువారి పల్లి గ్రామపం చాయతీ పరిధిలో ఇందిర మ్మ కాలనీ సమీపున ప్రైవేట్ డాక్టర్ భార్య శారద 41. వయసుగల చిత్తూరు డిఎంహెచ్వో ఆఫీసులో జూనియర్ అసిటిగా పని చేస్తున్న శారద అనే మహిళ మృతి చెందినట్లు పోలీసుల కథలు మేరకు వివరా లుఇలా ఉన్నది. అప్పుడప్పుడు అతని భర్త బాబు శారదను హింసిం చేవాడు. బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో భార్యాభర్తల మధ్య శారద ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు కుడివేసి ఫ్యా న్కు ఉరేసుకొని సిఐ నాగరాజు రావు తెలిపారు. శారదాను తన భర్త బాబు ఎక్కువ హింసించేవాడు. డాక్టర్ బాబును పోలీసులు అరెస్టు చేశారు.

## రాత్రికి రాత్రి మాయమైన దశాబ్దాలైన పెద్ద పెద్ద కర్పూరం చెట్లు



శాంతిపురం, ఆగస్టు 16, మనం న్యూస్: రాళ్ళబూదుగూరు జూని యర్ కళాశాల పక్కన ప్రైవేటు వ్యక్తులు లేవుట్ వేయడానికి రోడ్డుకు సంబందించిన రోడ్డు పక్కన దశాబ్దాలైన పెద్ద పెద్ద కర్పూరం చెట్లను రాత్రికి రాత్రే ట్రాక్టర్లు జేసిబి లు పెట్టుకొని నరికి తరలించి ఏ చెట్లు లేనట్లు భూమి చదునుచేయడం జరిగింది. ఇంత బహిరంగంగా ప్రభు త్వ ఆస్తుల ధ్వంసం జరుగుతున్న అధికారులు దృష్టి సాధించకపోవడం కొసమెరుపు, ఈ వ్యవహారం మొత్తం నాయకులు అధికారుల అండద ండలతో జరుగుతున్నదా అనే సందేహం, అదేవిధంగా ఏవరైన రైతు లు పోలాలకో లేద వారి సొంతంగా ఇళ్లు కట్టుకోవడానికి వాళ్లని వారి ట్రాక్టర్లను జేసిబి లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో కంప్లేంట్లు ఇచ్చి చేతులు అధికారికంగా లక్షల్లో అపరాధ రుసుం వసూలు వేసి అనదికా రంగా డబ్బులు వసూలు చేసే ప్రభుత్వ అధికారాలు వారం రోజులుగా బహిరంగంగా రోడ్డు పక్కనే విచ్చల విడిగా చేరువులను ధ్వంసం చేస్తూ అక్రమంగా మట్టి తోలుతుంటే ఈ ప్రభుత్వం అధికారులు చోద్యం ఏందుకు చూస్తున్నారు సామాన్య ప్రజలకు ఒక చట్టం వ్యాపా రస్తులుకు ఒక చట్టం ఉందా లేకుంటే అధికారులు ఇలా చూసి చూడ నట్లు ఉంటే అధికారులను ఏమనుకోవాలి వారికి లొంగిపోయి సహక రిస్తున్నారు అనుకోవాల లేక అధికార పార్టీ వారి ఒత్తిడికి ఇలా చేస్తున్నా రు అని సామాన్య ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి.

## చిరుత దాడిలో ఆవు మృతి

- భయాందోళనకు గురవుతున్న అటవీ ప్రాంత రైతులు



కుప్పం, ఆగష్టు 16, మనం న్యూస్ : రామకుప్పం మండలం సంబంధించి సరిహద్దు అటవీ ప్రాంతమైన పంద్యాలమడుగు గ్రామం లో చిరుత దాడి చేసిన ఘటనలో ఆవు మృతి చెందింది. ఆ గ్రామానికి చెందిన రైతు సోమారెడ్డికి చెందిన అవుపై మంగళవారం రాత్రి ఓ చిరుత దాడి చేసి చంపేసింది. దీంతో చిరుత సంచారం పై ఆ అటవీ సరిహద్దు ప్రాంత గ్రామస్తులు భయాందోళనలకు గురవుతు న్నారు. ఇదిలా ఉండగా రైతు సోమారెడ్డి పశువుల కొట్టం సమీపంలోని పొలాలలో చిరుత సంచరించిన ఆనవాళ్లు కనిపించడంతో ఆ ప్రాంతం లోని రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో కుప్పం నియోజకవర్గ పశ్చిమ విభాగం అటవీ శాఖ సిబ్బంది చిరుత సంచరించిన ప్రాంతాలలో వాటి కదలికలను, పాదముద్రలను పరిశీలించారు. కొద్దిరోజుల క్రితం 89 పెద్దూరు గ్రామ సమీపంలో వేటగాళ్ల అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చులో చిక్కుకుని మృతి చెందిన ఓ చిరుత పులిని అటవీ శాఖ అధికారులు కనుగొన్న విషయం పాఠకు లకు విధితమే. దీంతో ఆ అటవీ ప్రాంత రైతులు మరో చిరుత పులి రైతు సోమారెడ్డి పాడి ఆవును చంపి వేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ తమ ప్రాంతంలో చిరుతపులులు సంచరిస్తున్నాయంటూ భయ భ్రాంతులకు గురవుతున్నారు. కాగా మంగళవారం చిరుత దాడిలో మృతి చెందిన వాడియావుకు స్థానిక మండల పశువైద్యాధికారి పోస్టు మార్టం నిర్వహించారు.

## వార్డుల్లో టీడీపీ కరపత్రాలు పంపిణీ



శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణంలోని 16, 17వ వార్డుల్లో టీడీపీ నాయకులు బుధవారం మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. శ్రీ కాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతమ్మ, 16 వ వార్డు మాజీ కౌన్సిలర షేక్ బషీర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ,తిరుపతి పార్లమెంట్ మైనారిటీ కమిటీ సభ్యులు జిలాని భాష, చాంద్ బాషాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఇంటిం టికి తిరిగి పంచి పెట్టారు. టీడీపీని అందరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు గోపీనాథ్ మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ మిన్నల్ రవి తిరుపతి పార్లమెంటు ఎస్టి సెల్ అధ్యక్షులు సుబ్బయ్య డివి నారాయణ , పట్టణ యువత అధ్యక్షులు హేమంత్ కుమార్‌ఖాదర్ బాషా, మస్తాన్ ,ముని రాజా యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, వజ్రం కిషోర్, జాకీర్, అస్మత్, ముజీబ్ హరిబాబు, పురుషోత్తమ నాయుడు , అనూష పద్మావతి, తులసి, అమరావతి ద్రాక్షాయణి, వెంకయ్య, రవీందర్ నాయుడుపాల్గొన్నారు.

# 25న నగరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాక

- ముఖ్యమంత్రి నగరి పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేద్దాం
- ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించండి
- జె సిపి శ్రీనివాసులు





చిత్తూరు,ఆగస్టు 16, మనం న్యూస్ : ఈ నెల 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి నగరి పర్యటనను అన్ని శాఖల అధికారు సమన్వయం తో పని చేసి విజయవంతంగా నిర్వహిదామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం హాల్ నందు అడిషనల్ ఎస్పీ సుధాకర్,డిఆర్ఓ.యన్.రాజశేఖర్‌తో కలసి ఈ నెల 25 న రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నగరి పర్యటన కి సంబంధించి ముందస్తు ఏర్పాట్ల పై అన్ని శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల 25న నగరి పట్టణంలో జగనన్న విద్యా దీవెన పంపిణీ కార్యక్రమానికి రాక సందర్భంగా అన్ని శాఖల అధికారు లు సమన్వయం చేసుకొని వారికి కేటాయించిన పనులను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి ముఖ్య మంత్రి పర్యటన ను విజయ వంతంగా నిర్వహిదామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులను బాధ్యత తో నిర్వహించి ఎటు వంటి చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి శాఖల వారీగా కేటాయించిన విధులు నిర్వహణపై అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశం లో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి,డిఆర్డీఏ,మెప్మా డ్వామా,హౌసింగ్ పిడిలు, తులసి, రాధమ్మ, గంగాభవాని, పద్మనాభం, ఎస్ ఈ పంచాయితీ రాజ్ ,చంద్ర శేఖర్ రెడ్డి, డి ఈ ఓ విజయేంద్ర రావు, బి సి సంక్షేమ,సాంఘిక సంక్షేమ శాఖల డీడీలు రబ్బానీ బాషా,డాక్టర్ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష పి ఓ. వెంకట రమణా రెడ్డి, ఆర్ టిసి ఆర్ ఎం జితేంద్ర నాథ్ రెడ్డి,డి టి సి నిరంజన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఈ ఈ హరి, డిఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి, డిపిఓ లక్ష్మి,సిపిఓ ఉమా దేవి,సమాచార శాఖ ఇంచార్జి డిడి పద్మజ. చిత్తూరు ఆర్డీఓ రేణుక, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర కుటుంబానికి న్యాయం చేయాలని మంత్రికి వినతి



శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్. శ్రీకాళహస్తి మండలం పెంకులపాడు గ్రామంకు చెందిన నరేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర దేవధాయ శాకమంత్రి కొట్టు సత్యనారాయణ కు టీడీపీ నాయ కులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మంత్రి శ్రీకాళహస్తీ శ్వరుని దర్శనం కోసం రాగా వారు వినతిపత్రం అందజేసి నరేంద్ర భార్యకు ఆలయంలో ఉద్యోగం కల్పిస్తూ ఆర్థిక సాయం రూ 50లక్షలు మంజూరు చేయాలని కోరారు.శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నందు పారిశుధ్య విభాగం లో మిషన్ ఆపరేటర్ గా పని చేస్తూ 14వ తేదీ దేవస్థానంలో కాలభైరవ స్వామి విగ్రహం దగ్గర గుడి శుభ్రం చేస్తూ విద్యుత్ షాక్ తో చనిపోయాడు, అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇతని భార్యకు దేవస్థానం తరపున పర్మెనట్ ఉద్యోగం, ఆర్థిక సాయంగా 50లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కోరారు. భద్రత చర్యలు లోపం తోనే ఇలాంటి ఘటన జరిగింది.కావున భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ కుమార్, మిన్నల రవి,కాసరం రమేష్, ఉమేష్, ప్రసాద్ నాయుడు, డి వి నారా యణ, ఖాదర్ బాషా,సుబ్బయ్య, పోలురు శ్రీనివాసులు రెడ్డి, ప్రకాష్ నాయుడు, సుమతి,బుజ్జి, షకిర అలి, ఎం స్ రెడ్డి, కనవరం హరి బాబు, భాస్కర్ గౌడ్, వజ్రం కిషోర్, మునిరజా యాదవ్, కరీం,మోహన్ గౌడ్, కిట్టు, రవీంద్ర నాయుడు,పురుషోత్తం నాయుడు, ఆర్ముగం, దరా పండు, లక్ష్మణ్,హేమంత, పసాల రామకృష్ణ,జహీర్ పాల్గొన్నారు.

## అమూల్ డైరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్



చిత్తూరు, ఆగస్టు 16,మనం న్యూస్: అమూల్ డైరీ ఆవరణలో ఉన్న జగిల్ క్లిరెన్స్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం డి సి ఓ బ్రహ్మానంద రెడ్డితో కలసి అమూల్ డైరీని పరిశీలించి డైరీ ఆవరణలో ఉన్న జగిల్స్ తో పాటుగా ఉన్న వేస్టేజిని వారంలో పూర్తిగా తొలిగించాలని సంబందితా అధికా రులను ఆదేశించారు. డైరీ కి సంబంధించి పనులు ప్రారంభి ంచుకొ నుటకు వీలుపడుతుందని సంబందితా అధికారులను ఆదేశిం చారు. జిల్లా కలెక్టర్ వెంట డైరీ అభివృద్ధి అధికారి రవి చంద్రన్,వనిజ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 25న తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం

- నేరుగా, వర్చువల్‌గా పాల్గొనే అవకాశం
- ఆగస్టు 18న ఆన్లైన్లో టికెట్లు జారీ



తిరుపతి(టీటీడీ),ఆగస్ట్ 16, మనం న్యూస్: తిరుచానూరు లోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆల యంలో ఆగస్టు 25వ తేదీ శుక్ర వారం వరలక్ష్మీ వ్రతంఘనంగా నిర్వహించనున్నారు. ఆస్థానమ ండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహి స్తారు. అనంతరం సాయంత్రం 6 గంటల కు శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణర థంపై ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వ్రతాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. భక్తులు నేరుగా వ్రతంలో పాల్గొనేందుకు ఆగస్టు 18వ తేదీ ఉదయం 9 గంటలకు ఆన్లైన్లో 150 టికెట్లు జారీ చేస్తారు. అదేవిధంగా ఆలయం వద్ద గల కుంకుమార్చన కౌంటర్లో ఆగస్టు 24 వ తేదీ ఉదయం 9 గంటలకు కరెంట్ బుకింగ్లో 150 టికెట్లు విక్రయిస్తారు. రూ.1000/- చెల్లించి భక్తులు టికెట్ కొనుగోలు చేయవచ్చు. ఒక టిక్కె ఇద్దరు గృహస్తులను అనుమ తిస్తారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా వర్చువల్ విధానంలో భక్తులు పాల్గొనేందుకు వీలుగా ఆగస్టు 18న ఉదయం 9 గంటలకు టీటీడీ ఆన్లైన్లో టికెట్లను విడుదల చేయనుంది. వర్చువల్ టికెట్లు పొందిన భక్తులకు ఆగస్టు 26వ తేదీ నుండి 90 రోజులలోపు అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా అభిషేకం, వస్త్రాలంకరణ సేవ, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణో త్సవం, ఊంజల సేవ, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం సేవలను టీటీడీ రద్దు చేసింది.

సోమరామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

## ఎమ్మెల్సీ శ్రీకాంత్, జడ్పీటిసి నితిన్



కుప్పం, ఆగస్టు 16, మనం న్యూస్ : రామకుప్పం మనం విలేకరి జి సోమరామి రెడ్డి అకస్మాత్తుగా మరణించ డం బాధాకరం ఈ విషయాన్ని కుప్పం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీఎం.రాజు సహచర మిత్రులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్సీ స్పందించి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ బగలనత్తం కు వెళ్లి 10 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజే సినట్టు మండలం టిడిపి అధ్యక్షుడు ఆనంద రెడ్డి తెలిపారు అదేవి ధంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కూడా ఎమ్మెల్సీ భరత్ ఆదేశాల తో పదివేల రూపాయలు మృతి చెందిన మనం విలేకరి సోమరామిరెడ్డి కుటుంబానికి అందజేసినామని ప్రచార ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి తెలిపారు.

మంత్రులకు ప్రతిపక్షాల విమర్శలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై

# తమ శాఖలపై దృష్టి పెట్టాలి?

- జనసేన కలప రవి



పీలేరు, ఆగస్టు 16, మనం న్యూస్: రాష్ట్ర మంత్రులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలే తప్ప ప్రజా సమస్యలను గురించి ప్రభుత్వాన్ని రాష్ట్ర మంత్రులను వారి వారి శాఖలోని ప్రజా సమస్యలను ఎత్తుచూపితే వాటిని సరిదిద్దుకోవలసిన మంత్రులు ప్రతిపక్షాలపై అనవసర విమర్శలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి తనకు కేటాయించిన శాఖలపై అభివృద్ధి గురించి మాట్లాడేలే తప్ప వ్యక్తిగత ప్రతిపక్ష విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వరాదని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి కలపరవి అన్నారు. రాష్ట్ర మంత్రులు మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, రోజా, పేర్ని నాని, కొడాలి నాని, రాష్ట్రంలో నీటిపారుద ప్రాజెక్టులు ఎన్ని రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఉద్యోగాలు కల్పన పర్యాటకశాఖ దేశంలో ఎన్నో స్థానంలో ఉంది పర్యాటక శాఖకు సంబంధించిన అభివృద్ధి గురించి రాష్ట్రంలో ఎన్ని ఐటి పరిశ్రమలు స్థాపించారు వాటి పురోగతి ఏమిటి ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారు మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు లాంటి కార్యక్రమాలు సంపూర్ణ మద్యపాన నిషేధం పై చర్యలు ప్రజల కోసం చేస్తున్న ప్రజా ప్రయోజనాల అభివృద్ధి గురించి ప్రస్తావించాలి గాని తమకు కేటాయించిన శాఖల గురించి ఏనాడు ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడిన దాఖలాలు లేవని ప్రతిపక్షాలైన పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు వారి కుటుంబాల వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్య తనిస్తూ గంటల తరబడి ప్రెస్ మీట్ లు పెట్టడం ఎంతవరకు సమం జసమని రాష్ట్ర ప్రజల సాధక బాధకాలు వదిలేసి ఇలా ప్రతిపక్షాలు విమర్శలకే మంత్రి పదవులు ఇచ్చారా అన్నట్టు ఉంది వీరి పనితీరు ఏనాడు కౌలు రైతుల గురించి పోలవరం ప్రాజెక్టు నీటిపారుదల గురించి నిరుద్యోగుల ఉద్యోగ కల్పన పర్యాటక రంగం అభివృద్ధి గురించి వాటి విధి విధానాలు గురించి ప్రస్తావించని మంత్రులు ఇలా ప్రతిపక్షాల వ్యక్తిగత విమర్శలు ఇవ్వడం ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో ప్రజలకు మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజలు రాష్ట్ర ప్రజా ప్రతినిధులు మంత్రుల పనితీరు గమనిస్తున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనదని కలపరవి ఘాటుగా మంత్రులని హెచ్చరించాడు.

# క్యాన్సర్ వెబ్ అప్లికేషన్‌పై సమీక్ష



తిరుపతిటౌన్, ఆగస్టు 16, మనం న్యూస్: జిల్లాలో ప్రయోగా త్మకంగా ప్రారంభించనున్న కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టడానికి వైద్య సిబ్బందికి శిక్షణ పూర్తిచేసామని, ఎంట్రో లాబ్స్ రూపొందించిన కాన్సర్ వెబ్ అప్లికేషన్ మరింత పగడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి సూచించారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాన్సర్ వెబ్ అప్లికేషన్ రూపొందించిన ఎంట్రో లాబ్స్ ఐటి టీమ్ వెబ్ అప్లికేషన్ వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ పరిశీలించిచారు. స్విమ్స్ , టాటా కాన్సర్ ఆసుపత్రి డాక్టర్లు సూచించిన మేరకు పోర్టల్ నందు మరికొన్ని ఆప్షన్లు ఇవ్వాలని తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలోని ఎం.ఎల్.హెచ్.పి.లకు లాగిన్ వుండాలని, సర్వేలో సమయంలో నమోదు చేసే వారి రోజువారి అలవాట్లు, ఇప్పటికే కాన్సర్ వున్నా వారిని, అనుమానం వున్న, లక్షణాలు వున్న వారిని గుర్తించి నమోదు చేయడం జరగాలని తెలిపారు. పింక్ బస్సులు సచివాలయ పరిధికి వచ్చినప్పుడు పరీక్షలు నిర్వహించి పోర్టల్‌లో నమోదు జరగాలని అన్నారు. నమోదు వివరాలు స్విమ్స్ , టాటా కాన్సర్ ఆసుపత్రులకు వెంటనే చేరే విధంగా వుండాలని, ప్రతి ఆసుపత్రికి నోడల్ అధికారిని నియమిం చాలని అన్నారు. నోడల్ అధికారి వెబ్ సైట్ లో నమోదు అయిన వారిని గుర్తించిన వారికి అవసరమైన చికిత్సలు తక్షణం అందా లని అన్నారు. డాస్ బోర్డ్ ఏర్పాటు వుండాలని కలెక్టరేట్ లో మానిటర్ చేయడం జరుగుతుందని, దేశంలోనే ఇలాంటి కాన్సర్ సర్వే మొదటిదని అన్నారు. ఇందులో పేషెంట్ కు ఇస్తున్న మందుల వివరాలు వుండాలని, పేషెంట్ కు ఇంబ్బదికలిగినపుడు వెబ్ పోర్టల్ నందు నమోదు చేస్తే తక్షణ సలహాలు, చికిత్సలు అందించాలని సూచించారు. ఈ సమీక్షలో డి ఎం హెచ్ ఓ శ్రీహరి, కాన్సర్ స్పెషల్ ఆఫీసర్ జయచంద్రా రెడ్డి, ఆంకాలజీ డిపార్ట్ మెంట్ నాగరాజు, గైనకాలజిస్ట్ మాధవి, టాటా ఆసుపత్రి హేమంత్, భారతి, రాస్ నాగరాజు, ప్రాణ బందుదాస్, డి పి ఎం ఓ శ్రీనివాస రావు , ఎస్.సి.డి ప్రోగ్రాం ఆఫీసర్ హరినాద్ , డిసి హెచ్ ఎస్ మణి, కిరణ్ నాయక ఎపడ మాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పేటలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



చంద్రగిరి, ఆగస్టు 16, మనం న్యూస్: చంద్రగిరి మండలం పనపాకం పంచాయితి పాతపేట గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం వైఎస్ యంపిపి,బొజ్జా వెంకటరత్నం, పంచాయతి అధ్యక్షులు పానేటి చెంగల్రాయులు,భూమి పూజ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ పాతపేట గ్రామంలో 12.5 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక శాసనసభ్యులు,ప్రభుత్వ విఫ్,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి,తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల కృషి చేశారన్నారు.పాతపేట గ్రామంలోని అన్ని వీధులకు సిమెంట్ రోడ్లను మంజూరు చేశారన్నారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తనయులు తుడా చైర్మన్,చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలను గ్రామస్తులు సిమెంట్ రోడ్డు కావాలని కోరడంతో వెంటనే సిమెంట్ రోడ్డును మంజూరు చేశారని అన్నారు.గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్ర మం కావాలన్నా తమ దృష్టికి తెస్తే తాము ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి,తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల సహకారంతో చేస్తామన్నారు. పంచాయితీలో సుమారు రెండు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లను మంజూరు చేశారన్నారు.ఈనెల ఆకరులోగా సిమెంట్ రోడ్లు పూర్తి చేయనున్నట్టు వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలిపించాలని గ్రామ ప్రజ లను నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సిహెచ్ రెడ్డప్ప,అరిగిల రామచంద్రయ్య, కసాగోపాల్,అమాస నాగేశ్వర రావు, దూర్వాసులు,రాజారత్నం,ఆర్ డబ్ల్యూ యస్ ఎఇ, సుబ్రహ్మణ్యం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ముక్కంటినిని దర్శించుకున్న మంత్రి సత్యనారాయణ



శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్. రాష్ట్ర దేవదా య శాఖ మంత్రి కొట్టు సత్యనారా యణ సతీ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శిం చు కున్నారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధు సూ దన్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్ర సాదలను అందజేశారు. ఎమ్మెల్యే జ్ఞాపికను మం త్రి దంప తులకు బహుకరించారు. కార్యక్రమం లో బోర్డు సభ్యులు జయశ్యామ్, నంద, ఆలయ అధికా రులు పాల్గొన్నారు.

## అంకమ్మ భక్తులకు అన్నదానం



శ్రీకాళహస్తి, ఆగస్టు 16, మనం న్యూస్ : పట్టణం లోని శ్రీ అంకాలమ్మ దేవస్థానం భక్తులకు గత రెండు సవత్సరాలు నుండీ ప్రతి నెల అమవాస్య రోజున మరాఠీ పాలెం వాస్తవ్యులు అయిన గోవర్ధరన్ రావు ,యశ్వంత్ రావుల ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ ప్రకారమే బుధవా రం అమ్మ వారి భక్తులకు అన్నదానం చేశారు.ఈ నెల అన్నదా నానికి క్రాంతి కుమార్, డా.కృపానిధి ,ఉపేందర్ రెడ్డి, రాఘవేం ద్ర, సావిత్రిబాయి, మాధవ సాయి,సుశీల బాయి,గణేష్ బాబు, వినీత్ రెడ్డి, నాగేష్, బాబ్జీ రావు, వినోద్ రావు, అనూష, షర్మిళ, కల్పన, శ్రీరామ్, అరుణ్, శివకుమార్ రెడ్డివారి, దిలీప్, మయూ ర్ ప్రసన్న, కార్తికేయన్, చేతలి శర్మ ,జయంత్ సింగ్ , ఆనంద, లీలమోహన్, జయ గణేష్, హరిహర కుమార్, శివ ప్రసాద్, వినోద్ కుమార్‌లు సహకారం అందించారు. వారికి మరాఠీ పాలెం వాసులు అభినందనలు తెలిపారు.

## ఉత్సాహంగా ఉరకలు లేస్తున్న తెలుగు యువత సైకిల్ యాత్ర కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 16, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం తెలుగుయువత లక్షఓట్లమెజారిటి లక్ష్యం సాధన సైకిల్ యాత్ర. కుప్పం నియోజకవర్గంలోని నాలుగుమండలాలలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు చేసిన అభివృ ద్ధిని గ్రామగ్రామాల్లో వివరిస్తూ,ఇంకాచేయవలసిన అభివృద్ధిని గుర్తిస్తూ కుప్పం తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యం లో సాగుతున్న సైకిల్ యాత్ర 12వరోజు కుప్పంము నిసిపా లిటిలో చిన్నకుర్లపల్లి,ఎరమసముద్రం, పలార్లపల్లి, చీలే పల్లి, వడ్డిపల్లి మీదుగా సాగింది ,ఈ కార్యక్రమంలో కుప్పం తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేశ్ (వెంకి)మాట్లాడుతూ గతంలో కుప్పం అభివృద్ధి చేసిందీ చంద్రబాబుగారే ఇకమీదట అభివృద్ధి చేయబోయేది చంద్రబాబుగారే కాబట్టి యువత ,మహిళ లు, నిరుధ్యోగులు,దళిత,గిరిజనులు నియోజకవర్గం మొత్తం సైకిల్ మంగళహారతులు, డోలువాయిధ్యాలతో బ్రహ్మాండమైన స్వాగత ం పలుకుతున్నారని కావున కుప్పం ప్రజలు ముఖ్యంగా అభివృ ద్ధిచేసిన చంద్రబాబునాయుడుగారిని ఈసారీ ఎన్నికల్లో గుర్తించు కుని లక్షఓట్ల మెజారిటితో గెలిపించి రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం తెలుగు యువత నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంపై హర్షం



తిరుపతి, ఆగస్టు 16, మనం న్యూస్: రాష్ట్రంలో 2014 సం. ముందు నుండి ప్రభుత్వ సంస్థల ల్లో వివిధ రంగాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొన్నా నిర్ణయాన్ని వై ఎస్ ఆర్ టి యూ సి జోనల్ ఇంచార్జి నారపరెడ్డి రాజారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలనుండి ప్రభుత్వ సంస్థల నందు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా వేలాది మంది పని చేస్తున్నారని ఎపుడైనా మమ్మల్ని తప్పక రెగ్యులర్ చేస్తారనే ఆశతో ఉండే వారని గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కాంట్రాక్ట్ ఉద్యోగులను ఏ మాత్రం పట్టించు కోలేదని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారం స్వాతంత్య దినోత్సకానుకగా ఫైల్ పై సంతకం చేయడం సంతోసించదగ్గ విషయమని అన్నారు.

# పిసిసి చీఫ్‌పై కేసులు



ఆదిలాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోలీసులపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయనపై పలు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. తాజాగా ఆదిలాబాద్‌లో కేసు నమోదు అయ్యింది. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో పోలీసు అధికారుల సంక్షేమ సంఘం నేతలు కూడా పోలీసులకు పిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేశారు. రేవంత్ రెడ్డి తమ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారని ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీసులు కోరుతున్నారు. ఇప్పటికే నాగర్ కర్నూల్‌లో ఓ కేసు నమోదు చేశారు. ఈ నెల 14న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కొంతమంది నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన రేవంత్.. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసు అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసు సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ 24 గంటల వ్యవధిలో ఆయనపై 17 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్, నల్గొండ, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రెండు చొప్పున కేసులు నమోదు కాగా, నాగర్ కర్నూల్, కరీంనగర్, రాచకొండ పోలీసులు ఒక్కో కేసు నమోదు చేశారు. రేవంత్ ప్రసంగం రెచ్చగొట్టేలా, శాంతిభద్రతల సమస్యలు సృష్టించేలా ఉందని.. అలాగే పోలీసులను బెదిరించి దూషించే ప్రయత్నం చేశాడని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు ఎం వెంకటయ్య అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పోలీసుల ప్రతిష్ట దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కేసులు నమోదు చేశామన్నారు. కాంగ్రెస్ నేతలను పోలీసులు వేధిస్తున్నారని.., ఉద్దేశపూర్వకంగా కేసులు పెడుతున్నారని రేవంత్ ఆరోపించారు. ఆగస్టు 14న గాంధీభవన్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారం శాశ్వతం కాదని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ శ్రేణులను వేధించే పోలీసుల పేర్లు రెడ్ డైరీలో రాసిపెడుతున్నామన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పినట్లు చేస్తున్నారన్నారని మహబూబ్ నగర్ జిల్లా పోలీసులను హెచ్చరించారు. తాము అధికారులోకి రాగానే అసలు, వడ్డీ కలిసి తిరిగి చెల్లిస్తా?మని.. గుడ్డలూడదీసి కొడతామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పోలీసు స్టేషన్లలో ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ప్రజారక్షణకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న పోలీసులపై కాంగ్రెస్ నేత చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలపై పోలీలీసు అధికారుల సంఘాలు విమర్శలు చేస్తున్నాయి. పోలీసుల మనోభావాలు దెబ్బతీసిన రేవంత్‌రెడ్డి.. వెంటనే క్షమాపణలు చెప్పాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. క్షమాపణలు చెప్పకపోవడంతో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతలు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్‌పై కేసులు నమోదయ్యాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై గోపిరెడ్డి ఖండించారు. 'తదుపరి ప్రభుత్వం మాదేనని, మీ సంగతి చూస్తామని' బెదిరించడం ఎక్కడి రాజనీతి.'రెడ్ డైరీ' అంటే ఏమిటి?అదేమన్నా మీసొంత రాజ్యాంగమా అని రేవంత్‌ను ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థ ప్రభుత్వంలో అంతర్భాగమని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శాంతి భద్రతలను కాపాడు తామని స్పష్టంచేశారు. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులను మీరు ఎర్ర డైరీలో ఎకిస్తే, ప్రజలు మిమ్మల్ని నల్ల డైరీల్లో ఎకిస్తారన్నారు. మీరు పోలీసు వ్యవస్థకు ఎన్నడూ మేలు చేయకపోగా, పోలీసుల ఆత్మగౌరవం దెబ్బదీసే విధంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వెంటనే రేవంత్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, పోలీసు వ్యవస్థకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు రాచకొండ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్ భద్రారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణారెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్‌తో కలిసి పోలీసులు పని చేస్తున్నారన్నదానికి వారు టీపీసీసీ అధ్యక్షునిపై పెడుతున్న కేసులే సాక్ష్యమని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రేవంత్ రెడ్డి అందరు పోలీసుల్ని అనలేదని.. బీఆర్‌ఎస్‌తో కలిసి కాంగ్రెస్ నేతలపై కుట్రలు చేస్తున్న వారిని మత్రమే అంటున్నామని చెబుతున్నారు.

# ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారు

- కేటీఆర్‌కు వార్నింగ్ ఇచ్చిన షబ్బీర్

హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): ఎన్నికల్లో కేసీఆర్‌ను ప్రజలు తరిమి కొట్టడం ఖాయమని మాజీమంత్రి కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో, బిఆర్ఎస్ ఏం చేసిందో ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఖబడ్దార్ అంటూ షబ్బీర్ అలీ వార్నింగ్ ఇచ్చారు. నేడు గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలపై ్గ్ర అయ్యారు. ఎన్నికల సమయంలో కేసీఆర్‌ని ప్రజలు తరిమి తరిమి కొట్టకపోతే తన పేరు మార్చుకుంటానన్నారు. తెలంగాణకి కాంగ్రెస్ ఏం చేసిందో మీ నాయనని అడగమని కేటీఆర్‌కి షబ్బీర్ చెప్పారు. పొలిటికల్‌గా కేసీఆర్‌కి జన్మనిచ్చింది కాంగ్రెస్ అన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్, షబ్బీర్ అలీ ఏం పీకారని కేటీఆర్ అనడం సిగ్గుచేటన్నారు. ఉద్యమం టైంలో కేటీఆర్ అమెరికాలో ఉన్నాడని షబ్బీర్ అలీ తెలిపారు. తాను ఏం పీకానో అసెంబ్లీలో కేసీఆర్ చెప్పారన్నారు. కేసీఆర్ కుటుంబానికి ఉండడానికి ఇల్లు కూడా లేదని... ఇప్పుడు కోటీశ్వరులు అయ్యారని షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ ఓఆర్ఆర్ వేస్తే.. బీఆర్ఎస్ నాయకులు సంపాదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ భూములు అమ్మి ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ 100 రోజుల తరువాత ఎక్కడ ఉంటావో చూసుకోమన్నారు. కేటీఆర్‌కి తగిన బుద్ధి త్వరలోనే చెబుతామన్నారు. కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తానంటే ఆయన ఇష్టమన్నారు. తాను కాంగ్రెస్ తరపున కామారెడ్డి నుండే పోటీ చేస్తున్నానని షబ్బీర్ అలీ తెలిపారు.

# బిఆర్‌ఎస్‌కు భూ కేటాయింపులు

- హైకోర్టులో పిల్‌పై విచారణ

హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూముల కేటాయింపు సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం కారుచౌకగా భూములు అమ్మకాలు చేశారంటూ పిల్ దాఖలైంది. బుధవారం విచారణ జరుగగా.. ప్రభుత్వ భూమిని ప్రజలకు ఎకరం రూ.100 కోట్లకు అమ్మకాలు చేసిందని... అదే బీఆర్ఎస్ పార్టీకి అతి తక్కువ ధరకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మకాలు చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర రావు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయడం లేదని కోర్టుకు పిటిషనర్ తెలిపారు. 16 నెలల క్రితమే నోటీసులు ఇచ్చినప్పటికీ కౌంటర్ దాఖలు చేయడం లేదని అభ్యంతరం తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ కోసం కేటాయించిన భూముల్లో నిర్మాణాలు చేపడితే ప్రజలకు ఇబ్బంది తలెత్తుతుందని వాదించారు. ప్రజలకైతే రూ.100 కోట్లకు.. టీఆర్ఎస్ పార్టీకి అయితే చదరపు అడుగు రూ.100 రూపాయలకే అమ్మకాలు చేశారని కోర్టుకు తెలిపారు. అయితే రూలింగ్ పార్టీని కౌంటర్ దాఖలు చేయాలని బలవంతం చేయక్కర్లేదని హైకోర్టు చెప్పింది. ప్రజలకు ప్రభుత్వ భూమిని ఎంత రేటుకు అమ్మకాలు చేశారో అదే రేటు బీఆర్ఎస్ పార్టీ చెల్లించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. తీసుకున్న భూమికి ఎకరాకు 100 కోట్ల రూపాయలు చెల్లించాలని బెంజ్ మార్క్ తీర్పు ఉందని న్యాయస్థానం గుర్తుచేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# మణిపూర్‌పై పార్లమెంటులో ఎందుకు మాట్లాడలే

- ప్రధాని మోడీపై కాంగ్రెస్ నేత పొన్నాల విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): మణిపూర్‌లో శాంతి నెలకొంటుందని అంటున్న ప్రధాని పార్లమెంట్ సమావేశాల్లో మణిపూర్ అంశం ఎందుకు మాట్లాడలేదని, ప్రధాని మోదీపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నాల మీడియాతో మాట్లాడుతూ..ఎర్రకోట ప్రసంగాన్ని ప్రధాని మోదీ రాజకీయాల కోసం వాడుకున్నారు. ప్రధాని.. మణిపూర్‌లో పర్యటించి ప్రజలకి విశ్వాసం కలిగించి ఉంటే బాగుండేదన్నారు. ఏమి చేయలేదు కానీ ఎర్రకోట వేదికగా మణిపూర్ గురించి మోదీ మాట్లాడారు. ప్రధాని మోదీ, బీజేపీ నాయకులు ఎవరైనా మణిపూర్‌లో పర్యటించారా?, కోవిడ్ సమయంలో ప్రధాని ఏం చేశారు. గంట కొట్టారు.. దీపాలు పెట్టారు.. చప్పట్లు కొట్టారు. దానివల్ల కోవిడ్ ఏమైనా తగ్గిందా?. కోట్లాది మంది ప్రజలు పాదయాత్రలు, సైకిల్ యాత్రల ద్వారా తమ గమ్య స్థలాలకు చేరుకున్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ గురించి మాట్లాడుతున్నారు తప్ప లక్షలాది మంది ప్రజల ఉద్యోగాలు కోల్పోయారు. తమ పిల్లలతో సహా తమ స్వస్థలాలకు వెళ్లారు. కేంద్ర, రాష్ట్రాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ పైన ట్యాక్స్ ఎందుకు తగ్గించడం లేదు. దేశం జనాభాలో 90 శాతం మంది సామాన్య ప్రజలే జీఎస్టీ కడుతున్నారు. ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపు.. 2 కోట్లు ఉద్యోగాలు.. నల్ల ధనం లేకుండా చేస్తాం.. ఇల్లు.. విద్యుత్.. నీరు.. దేశంలో ప్రతి ఒక్కరికీ అందిస్తామని చెప్పారు. ఏమైనా నెరవేర్చారా?, 9 ఏళ్ల పాలనలో మహిళల రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉంది. బీజేపీకి అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదు. పార్టీ ఫిరాయింపుల చట్టం 9 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉంది. 9 రాష్ట్రాల ప్రభుత్వాలను కూలగొట్టిన నీచ ప్రభుత్వం బీజేపీదని పొన్నాల ధ్వజమెత్తారు.

# తెలంగాణ బీజేపీ నేతలకు పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై జాతీయ నాయకత్వం ఫోకస్ పెట్టింది. రాష్ట్ర బీజేపీ నేతలకు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. అధిష్టానం పిలుపుతో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ ఢిల్లీకి బయర్దేరారు. ఇప్పటికే బండి సంజయ్ ఢిల్లీలోనే ఉన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలతో జాతీయ నేతలు సమావేశంకానున్నారు. తెలంగాణ బీజేపీ పార్టీ పరిస్థితిపై నేతలు చర్చించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై రాష్ట్ర నేతలకు బీజేపీ అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది.

# 27న ఖమ్మంకు అమిత్షా!

హైదరాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్): రాష్ట్రంలో ఎన్నికల సమర భేరి మోగించేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సన్నద్ధమైంది. ఈ నెల 27న ఖమ్మంలో పార్టీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్షా సభతో ప్రచారానికి శ్రీకారం చుట్టనుంది. పార్టీ కేడర్లో ఉత్సాహం కలిగించి, పూర్తిస్థాయిలో రంగంలోకి దింపేలా ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ క్రమంలో సభను విజయవంతం చేయడం, పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటిస్తూ తొలి జాబితా విడుదల చేయడం ద్వారా ఊపు తేవాలని నిర్ణయించినట్టు తెలిసింది.

**గత నెలలోనే జరగాల్సి ఉన్నా..**

వాస్తవానికి అమిత్షా గతనెలలోనే రాష్ట్రంలో పర్యటించాల్సింది. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో రద్దు అయింది. పరిస్థితులు చక్కబడిన నేపథ్యంలో అమిత్షా సభ నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ సిద్ధమైంది. ఈ నెల 27న ఖమ్మంలో ఆ సభ నిర్వహించాలని మూడు రోజుల క్రితం జరిగిన రాష్ట్ర నేతల సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు పర్యటనను ఖరారు చేయడానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, పార్టీ ఎన్నికల వ్యవహారాల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ తాజాగా ఢిల్లీ వెళ్లారు. అక్కడ అమిత్షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో సమావేశమయ్యారు. 27న అమిత్షా షెడ్యూల్లో ఖాళీ ఉండటంతో రాష్ట్ర పర్యటనకు గ్రీన్సిగ్నల్ ఇచ్చినట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. ఇక ఈ సభ సందర్భంగా ఎలాంటి వివాదం లేని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కొందరు అభ్యర్థుల పేర్లను అయినా ప్రకటిస్తే పార్టీ లో ఊపు వస్తుందని రాష్ట్ర నేతలు ఆలోచనకు వచ్చినట్టు సమాచారం.

**శ్రావణ మాసంతో..**

గురువారం నుంచి నిజ శ్రావణ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ కూడా ఈనెల 18వ తేదీ నుంచే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అయినా సీనియర్ నేతలకు సంబంధించిన టికెట్లను ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ క్రమంలో దూకుడు పెంచాలని బీజేపీ నేతలు భావిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించడం ద్వారా ఎన్నికలకు బీజేపీ పూర్తి సన్నద్ధతతో ఉన్నట్టు పార్టీ కేడర్‌కు సందేశం వెళ్తుందని యోచిస్తున్నారు.

**వేగంగా అమిత్షా బృందాల సర్వేలు**

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిపై ఇప్పటికే అమిత్షా ప్రత్యేక బృందాలు రహస్య సర్వేలు చేస్తున్నట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీ బలాలు, బలహీనతలు, ఏ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులు బలంగా ఉన్నారు? ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ఎవరు ఉంటారు? వారితో పోటీపడేందుకు బీజేపీ నేతలకు ఉన్న అర్హతలు, అంగబలం, పార్టీ మద్దతుతో ఏస్థాయిలో పోరాడగలరు? అన్న అంశాలను క్షుణ్నంగా పరిశీలిస్తున్నట్టు వివరిస్తున్నాయి.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు దీటుగా నిలిచే గెలుపు గుర్రాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్టు పేర్కొంటున్నాయి. ఇలాంటి సర్వేల ఆధారంగా, గతంలో కేంద్ర మంత్రులు పర్యటించినప్పుడు వచ్చిన అభిప్రాయాలను, అంతర్గత సమాచారం వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఓ అంచనాకు వస్తున్నట్టు తెలిసింది. పార్టీలో ఒక్కరే పోటీపడుతున్న అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయాలని, తొలిజాబితాలో కనీసం 35 నుంచి 40 మంది పేర్లు ప్రకటించాలని భావిస్తున్నట్టు సమాచారం. ఈ ప్రక్రియ అంతా ఢిల్లీలోనే సాగుతున్నట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి.

# బలహీన వర్గాలను అవమానిస్తే ఖబడ్దార్..

యాదాద్రి, ఆగస్టు 16 (మనం న్యూస్): పార్టీలో తనకు ఎలాంటి పదవులు అక్కర్లేదని.. బతుకు తెలంగాణే తన అభిమతమని అని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. భువనగిరిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశం జరగ్గా.. ఎంపీ కోమటిరెడ్డి హాజరయ్యారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి.. నాకు ఏ పదవీ అవసరం లేదు.. నాకు బతుకు తెలంగాణ కావాలి. ప్రతి పార్లమెంట్ పరిధిలో 2 సీట్లు కచ్చితంగా బీసీలకు కేటాయించాలని సోనియా, రాహుల్ను కోరాను. బలహీనవర్గాలను అవమానపరిస్తే ఖబడ్దార్. కాంట్రాక్టర్లు, రియల్టర్లు పార్టీ నుంచి వెళ్లిపోండి. సామాజిక తెలంగాణ ఇంకెప్పుడొస్తుంది కేసీఆర్? అని అధికార పక్షాన్ని నిలదీశారాయన. కేసీఆర్ కేబినెట్లో ఎక్కువమంది ఓసీలే. ..నాకు వ్యాపారాలు లేవు, గుట్టలు, కొండలు అమ్ముకోను అంటూ పరోక్ష విమర్శలు చేశారాయన. గుత్తా సుఖేందర్ రెడ్డి వియ్యంకుడికి గందమల్ల రిజర్వాయర్ పనులు అప్పగించారని, ఔటర్ రింగ్ రోడ్డును కాంట్రాక్టర్లు అప్పగించి ఆ డబ్బులతో రుణమాఫీ చేస్తున్నామంటున్నారని కేసీఆర్ సర్కా్ర ఆరోపణలు చేశారాయన. కేసీఆర్ చేసింది రుణమాఫీ కాదు.. వడ్డీ మాఫీ అని విమర్శించారు. పంట నష్టం పది వేల రూపాయలు ఎక్కడని? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎంపీ కోమటిరెడ్డి.

# కులవృత్తులకు పెరిగిన ప్రాధాన్యం

- ఆర్థికంగా బలపడుతున్న ప్రజలు

యాదాద్రి, ఆగస్టు 16 (మనం న్యూస్): ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించి తద్వారా గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టిందని ఆలేరు ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గొల్ల, కురుమ, యాదవ కుటుంబాలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక జీవనం పెంపొందించేందుకు చెరువుల్లో ఉచితంగా చేపపిల్లలను వదలడం, ఓబీసీల ఆర్థిక పురోగతికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించడంపై ప్రత్యేకదృష్టి సారించి అమలు చేస్తోందన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సంబంధించిన నిరుద్యోగులకు వారి అర్హతలను పరిశీలించి బ్యాంకు రుణాలు మంజూరీ చేసే కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లాలో ఉన్న గొల్లకురుమ, యాదవ కుటుంబాలకు చెందిన వారిని సంఘాలుగా ఏర్పాటు చేసి లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి రెండు సంవత్సరాల కాలంలో 75 శాతం సబ్సిడీపై గొర్రెల యూనిట్‌ను పంపిణీ చేస్తామన్నారు. గొర్రెల రవాణాలోనూ, బీమా సౌకర్యం కల్పించడంలోనూ వాటిని తీసుకువచ్చాక పశుగ్రాసం అందంచడానికి అవరసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు వారి జీవనంలో ఆర్థికాభివృద్ధి పెంపొందించేందుకు చేపపిల్లలను ఉచితంగా నిలువ చేశామన్నారు. దీంతో మత్స్యకారుల సంఘాలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం దృష్ట్యా వారికి ఆర్థిక సాయం కల్పించేందుకు వారు చేసే పొదుపునకు ఎక్కువ లబ్ధి చేకూర్చేందుకు త్రిఫ్ట్ ఫండ్ పథకం ప్రారంభించినట్లు తెలిపారు.

# రాబర్ట్ వాద్రా.. బెయిల్ షరతులు పాటించడం లేదు: ఈడీ

న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసుకు సంబంధించి సోనియాగాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రాకు గతంలో ముందస్తు బెయిల్ లభించిన విషయం తెలిసిందే. దీనిని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. రాబర్ట్ వాద్రా బెయిల్ షరతులను పాటించడం లేదని అందులో పేర్కొంది. వీటిని నిరూపించేందుకు సరైన ఆధారాలతో కూడిన అదనపు అఫిడవిట్ దాఖలు చేస్తామని.. అందుకు కొంత సమయం కావాలని కోర్టును ఈడీ కోరింది. రాబర్ట్ వాద్రాకు ఏప్రిల్ 1, 2019లో ట్రయల్ కోర్టులో ముందస్తు బెయిల్ లభించింది. దీనిని సవాలు చేస్తూ ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారణ సందర్భంగా.. మనీ లాండరింగ్తో రాబర్ట్ వాద్రాకు నేరుగా సంబంధం ఉందని, దర్యాప్తునకు ఆయన సహకరించడం లేదని ఈడీ వాదించింది. అందుకే ఆయన్ను విచారించేందుకు కస్టడీ కోరుతున్నామని తెలిపింది. ఈ ఆరోపణలను తోసిపుచ్చిన రాబర్ట్ తరపు న్యాయవాది.. దర్యాప్తు సంస్థ సమన్లు ఇచ్చినప్పుడల్లా హాజరవుతున్నారని పేర్కొన్నారు. లండన్లోని బ్రియాన్స్టన్ స్క్వేర్లో ఉన్న రూ.17కోట్ల విలువైన ఓ ప్రాపర్టీని రాబర్ట్ వాద్రా కొనుగోలు చేశారు. ఈ వ్యవహారంలో వాద్రా మనీలాండరింగ్కు పాల్పడ్డారనే ఆరోపణలపై పీఎంఎల్ఏ కింద కేసు నమోదయ్యింది. దీనిపై ట్రయల్ కోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చింది. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లొద్దని.. దర్యాప్తు సంస్థ పిలిచినప్పుడల్లా హాజరుకావాలని ఆదేశించింది. అయితే, వాద్రా బెయిల్ షరతులు పాటించడం లేదని ఈడీ హైకోర్టులో సవాలు చేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సుధీర్ కుమార్ జైన్.. దర్యాప్తు సంస్థకు రెండు వారాల సమయం ఇస్తూ తదుపరి విచారణను సెప్టెంబర్కు వాయిదా వేశారు.

# ఈఎస్ఐ ఔషధాల స్కామ్ ..

- రూ.200 కోట్లకు పైగా మనీలాండరింగ్‌పై అనుమానం

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఈఎస్ఐ ఔషధాల కుంభకోణంలో ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఐఎంఎస్ మాజీ డైరెక్టర్, ఏడీతో పాటు గుత్తేదారులను ఈడీ ప్రశ్నించింది. ఈ కేసులో ఇప్పటికే రూ.144 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. దేవికారాణికి చెందిన రూ.17కోట్లు, ఓమ్ని మెడి కంపెనీ శ్రీహరికి చెందిన రూ.119 కోట్లు, ఏడీ పద్మకు చెందిన రూ.2.4 కోట్ల ఆస్తులను గతంలోనే ఈడీ అటాచ్ చేసింది. అనిశా ఎఫ్ఐఆర్ ఆధారంగా రెండేళ్ల క్రితం ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. దాదాపు రూ.200 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానిస్తోంది. ఈఎస్ఐ డిస్పెన్సరీలకు మందుల సరఫరాలో నిందితులు అవినీతికి పాల్పడ్డారు. మందులు, మెడికల్ కిట్లకు బహిరంగ మార్కెట్ కంటే ఐదారు రెట్లు ఎక్కువ చెల్లించారు. కొన్ని సంస్థలను ఎంపిక చేసుకొని వాటి ద్వారా సరఫరా చేసినట్టు నకిలీ బిల్లులు సృష్టించారు. 2015 నుంచి 2019 వరకు రూ.వందల కోట్ల మేర అక్రమాలు జరిగినట్టు అనిశా అధికారులు తేల్చారు. ఈకేసులో ఇప్పటికే అందరు నిందితులను అనిశా అరెస్టు చేసింది. అనిశా కేసు ఆధారంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది.

# రక్షణశాఖ స్టాండింగ్ కమిటీలోకి రాహుల్ గాంధీ

- సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ: 'మోదీ' ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేశారన్న కేసులో లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరించారు. దీంతో ఇటీవల జరిగిన పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో తాజాగా రక్షణశాఖపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఎంపికయ్యారు. మార్చి నెలలో సభ్యత్వం కోల్పోకముందు కూడా రాహుల్ ఈ కమిటీలోనే సభ్యుడిగా ఉన్నారు. ఇందులోకి కాంగ్రెస్ ఎంపీ అమర్ సింగ్ కూడా నామినేట్ అయినట్లు లోక్సభ బులిటెన్ వెల్లడించింది. లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన ఆమ్‌ఆద్మీ తరపు ఎంపీ సుశీల్ కుమార్ రింకూ.. వ్యవసాయం, పశుసంవర్ధక, ఫుడ్ ప్రాసెసింగ్ స్టాండింగ్ కమిటీకి ఎంపికయ్యారు. ఇటీవల జలంధర్ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో రింకూ ఎన్నికయ్యారు. ఇక మార్చి నెలలో లోక్సభ సభ్యత్వం తిరిగి పొందిన ఎన్సీపీ ఎంపీ ఫైజల్ మొహమ్మద్.. వినియోగదారుల వ్యవహారాల స్టాండింగ్ కమిటీకి నామినేట్ అయ్యారు. మరోవైపు 2019లో 'మోదీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడటంతో ఈ ఏడాది మార్చి 24న రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. అయితే, ఆయనకు దిగువ స్థాయి కోర్టు విధించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో రాహుల్ సభ్యత్వాన్ని ఆగస్టు 7న పునరుద్ధరించారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో పాల్గొని.. అవిశ్వాస తీర్మానంపై ప్రసంగించారు.

# కేసీఆర్ కిట్‌తో పెరిగిన ప్రసవాలు

జనగామ, ఆగస్టు 16 (మనం న్యూస్): కేసీఆర్ కిట్ పథకంతో ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. ప్రభుత్వం ఆస్పత్రులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించి, అవసరమైన సాంకేతిక పరికరాలు అందించి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేస్తోందన్నారు. సర్కార్ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య పెరిగేందుకు తల్లీబిడ్డల సంరక్షణకు ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం కింద జిల్లాలో ప్రసూతి పొందిన స్త్రీలకు 15 రకాల వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్‌తో పాటు ఆడపిల్ల పుడితే 13వేలు, మగపిల్లవాడయితే రూ.12వేల అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా అనేక మంది దేశ, విదేశ పర్యాటకుల దృష్టి పడి వారి సందర్శనతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయనడంతో ఎలాంటి సందేహం లేదన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పలు పర్యాటక ప్రాంతాలకు మంజూరు చేసిన పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు.

# కోర్టుల్లో లింగ వివక్షకు తావు లేకుండా..

- సుప్రీం కోర్టు 'హ్యాండ్‌బుక్'

న్యూఢిల్లీ: న్యాయస్థానాల్లో కేసుల విచారణ, తీర్పుల్లో భాగంగా మహిళల పట్ల లింగ వివక్ష లేకుండా చూసే విషయంలో కీలక ముందడుగు పడింది. విచారణ సందర్భంలో మహిళల ప్రస్తావనలో వాడాల్సిన పదాలు, వాక్యాలకు సంబంధించి సుప్రీం కోర్టు ఓ హ్యాండ్బుక్ను విడుదల చేసింది. కోర్టు తీర్పుల సమయంలో అనుచిత పదాలు వాడకుండా ఉండేందుకు న్యాయమూర్తులకు తగు సూచనలు చేసింది. 'హ్యాండ్‌బుక్ ఆన్ కంబాటింగ్ జెండర్ స్టీరియోటైప్స్' పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పుస్తకాన్ని విడుదల చేశారు. న్యాయస్థానాలు గతంలో ఇచ్చిన తీర్పుల్లో మహిళలను ప్రస్తావిస్తూ చేసిన అనేక అనుచిత పదాలను అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కోర్టు తీర్పుల్లో మహిళలపై వివక్ష చూపే విధంగా వాడే పదాలు సరైనవి కావు. అయితే, ఆ తీర్పులను విమర్శించడం ఈ పుస్తకం ఉద్దేశం కాదు. లింగత్వానికి సంబంధించి మూసపద్ధతులు ఎలా ఆచరణలో ఉన్నాయో చెప్పేందుకే ఈ పుస్తకం' అని జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. లింగ వివక్షకు నిర్వచనం, న్యాయాధికారుల్లో అవగాహన పెంచడమే ఈ హ్యాండ్‌బుక్ లక్ష్యమని జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. మహిళలపై మూసధోరణిలో వాడే పదాలను గుర్తించేందుకు న్యాయమూర్తులకు ఇది ఉపయోగపడుతుందన్నారు. సుప్రీం కోర్టు వెబ్సైట్లో ఇది అందుబాటులో ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు.

## పుస్తకాలు ప్రపంచ భాండాగారాలు



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : చరిత్ర, ప్రపంచ విజ్ఞానం పుస్తక భాండాగారమే అని ఐక్య వేదికల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో ఏర్పాటు చేసిన 'నవతెలంగాణ' బుక్ హౌస్‌ను ఆయన బుధవారం సందర్శించారు. పట్టణంలో బుక్ హౌస్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, వి6 ఉమ్మడి జిల్లా స్టాఫర్ శ్రీనివాస్ సాగర్‌లకు విప్లవ నేత చేగువేరా పోరాట సంచికలను బహుమతిగా అందజేసినట్లు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ రోజుల్లో వాట్సాప్, ఫేస్‌బుక్కుల్లో ఉండే సమాచారం ప్రజలకు ఉపయోగపడదని అన్నారు. చరిత్ర కారులు, విప్లవ రచయితలు, కళాకారులు రచించిన ఈ పుస్తకాలు విద్యార్థులకు, విద్యావంతులకు ఎంతో విజ్ఞానం అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ చౌక్‌లో ఉన్న 'నవతెలంగాణ'స్టాల్‌ను సందర్శించి చరిత్ర, విజ్ఞానాన్ని పొందాలని ఆయన సూచించారు.

## ఆలయాల్లో భక్తుల సందడి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : పట్టణంలోని ఆలయాల్లో బుధవారం భక్తులతో సందడి నెలకొంది. అమావాస్యను పురస్కరించుకొని వనపర్తి మండలం అచ్చుతాపురం, ఈర్లగుట్టలోని వదల పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయం, రాజనగరం వద్ద గిరి సమీపంలోని గోశాల, గోపాల్‌పేటలోని శివాలయం, వ్యవసాయ మార్కెట్ యార్డులోని లక్ష్మి గణపతి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మి గణపతి ఆలయంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుండి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమం నిర్వహించారు. పూజల అనంతరం లక్ష్మి గణపతి ఆలయంలో భక్తులకు అనన్దాన వితరణ చేశారు. ప్రతి అమావాస్యకు ఒకరు అన్న దాన వితరణ ధాతలుగా వ్యవహరిస్తున్నారు. దాచా లక్ష్మమ్మ, లక్ష్మయ్య దంపతులు, వేముల చంద్రకళ వెంకటేశ్వర్లు అన్న ప్రసాద ధాతలని అగ్రికల్చర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మారం బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రేమనాథ రెడ్డి, గంజిలోని వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

## 'ధర్పణ్'తో తప్పిపోయిన వారి సమాచారం

- జిల్లా ఐటి ఎస్.ఐ అభిషేక్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : 'ధర్పణ్' ఫేస్ రికగ్నిషన్ పోర్టల్ సహాయంతో తప్పిపోయిన వ్యక్తులను గుర్తించి వారి బంధువులతో కలపడం జరుగుతుందని జిల్లా ఐటి ఎస్.ఐ అభిషేక్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లో రైటర్లకు సమావేశ హాల్ నందు 'ధర్పణ్' యాప్‌పై బుధవారం ప్రొడెక్టర్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ యాప్‌తో తప్పిపోయిన వ్యక్తులను వారి బంధువుల వద్దకు చేర్చడానికి సహాయ పడుతుందన్నారు. తెలంగాణ పోలీసులు అభివృద్ధి చేసిన ధర్పణ్ పోర్టల్ ద్వారా దేశంలో ఎక్కడ తప్పిపోయిన వ్యక్తలనైనా గుర్తించడంలో పోలీసులకు సహాయ పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు ధర్పణ్ అనే ఫెసిషియల్ రికగ్నైజేషన్ టోల్‌ను అభివృద్ధి చేశారన్నారు. మిస్సయిన వ్యక్తుల ఫొటోలను, గుర్తి తెలియని శవాలను సిసిటిఎన్ఎస్ నుండి డాటాను పొంది సేకరించిన డాటా నుండి ఫొటోను సరి పోలికను కనుగొన్న వెంటనే పోలీసులకు సమాచారం పంపితే బంధువులు వెంటనే కలుస్తారన్నారు. కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎస్.ఐ అభిషేక్ రెడ్డితోపాటు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి నమోదు చేసుకోవాలి

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఈ నెల 25లోగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా విధ్యాధికారి గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5వ. తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు 15 సంవత్సరాల సర్వీసు, ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండాలన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి ఫోన్ నెం : 9989921105ను సంప్రదించాలని ఆ యన కోరారు. 25 తర్వాత వచ్చిన ప్రతిపాదనలు స్వీకరించబడవని తెలిపారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- పిజెపి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా ఫుట్ బాల్ టోర్నమెంట్
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం ఏర్పడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండలంలోని పిజెపి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ప్రతి క్రీడాకారునిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, సాటి క్రీడాకారునిలో ఉన్న ప్రతిబను గుర్తించి వారితో పోటీపడి ప్రతిభను నేర్చుకోవాలని తప్పా తక్కువ చేసి చూడవద్దని, దీనినే క్రీడా స్ఫూర్తి అంటారని సూచించారు. వనపర్తి జిల్లా చాలా ప్రత్యేక కలిగి ఉం



దని, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన జిల్లా వనపర్తి అని గుర్తు చేశారు. ఆగష్టు 16 నుండి 18 వరకు పెబ్బేరులోని పిజెపి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇక్కడి ప్రత్యేకతలను తెలుసుకోవాలని, జూరాల, రంగాపూర్, బీచ్‌పల్లి వంటి ప్రాంతాలను సందర్శించాలని తెలిపారు. ఈ ప్రాంతం చిరకాలంగా మీ మదిలో గుర్తుండిపోవాలని చెప్పారు. ఆటల ద్వారా తమ నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవాలని, గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు ఓడిన వాళ్ల పోరాడిన తీరును మెచ్చుకోవాలని సూచించారు. మారడోన, మెస్సీ, రోనాల్డో వంటి అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

**క్రీడలతో నైపుణ్యం, సామర్థ్యం పెరుగుతుంది**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

క్రమ శిక్షణతో ఆటలు ఆడితో నైపుణ్యం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. జిల్లాలో క్రీడా సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తున్నందుకు ఫుట్ బాల్ అసోసియేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఏ ప్రాంతంలో వెళ్లి టోర్నమెంట్‌లో పాల్గొన్నా. కొన్ని జ్ఞాపకాలు ఉండిపోతాయని, వనపర్తి జిల్లా నుండి అందరూ తీపి జ్ఞాపకాలతో వెళ్లాలని ఆకాంక్షించారు. ఇక్కడి వంటకాలు చాలా బాగుంటాయని, చూడాల్సిన ప్రాంతాలు సైతం ఉన్నాయని చెప్పారు. క్రీడాకారులు ఆటలు ఆడేటప్పుడు వారి ముఖంలో ఒక చైతన్యం, ఉత్తేజం ఉంటుందని అది జీవితంలో ఒక చుక్కాని వలే పని చేస్తుందని తెలిపారు. భారత దేశంలో సైతం పేరు గాంచిన గొప్ప ఫుట్ బాల్ క్రీడాకారులు ఉన్నారని, అందులో సునీత చత్రి ఒకరని గుర్తు చేశారు. అతన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, వైస్ ఛైర్మన్ క్రే స్వామి, జిల్లా క్రీడా శాఖల అధికారి సుధీర్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీ, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలి

- కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : సీజనల్ వ్యాధులను నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖల సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాల్టీలోని ప్రభుత్వ ఆస్పత్రిని, మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ పాఠశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్ సీజనల్ వ్యాధులను నివారించేందుకు అవసరమైన మందులు ఉన్నాయా లేవా అని స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన వారు ఎలాంటి రోగాలతో ఎక్కువ మంది వస్తున్నారో వివరాలు సేకరించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దోమలు విపరీతంగా పెరిగాయని వాటిని నివారించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మురుగు నీరు ఎక్కడా ఆగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేపటిటన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, రిజిస్ట్రేషన్ పనులను సమీక్షించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రత, వంటకాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి హిందీ అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

## ఓటరు జాబితాపై ప్రచారం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్లు, స్వీప్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్





వనపర్తి/నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : ఓటు హక్కు అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసేలా గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం నిర్వహించాలని జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. హైదరాబాద్ నుండి కలెక్టర్లు, స్వీప్ నోడల్ అధికారులతో ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి మాట్లాడారు. 18-19ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా స్వీప్ యాక్టివిటీ ద్వారా మండల, గ్రామ స్థాయిలో ప్రచారం చేయించాలని సూచించారు. అలాగే దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌లు ప్రతి ఒక్కరూ ఓటు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఇంటింటికి వెళ్లి 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోలని వారు ఉన్నారా అని తెలుసుకునేలా చూడాలన్నారు. కళాశాల విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేలా ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్‌లు మాట్లాడుతూ.. కొత్త ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో స్వీప్ యాక్టివిటీ పెంచడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి ఆర్డీఓ పద్మావతి, స్వీప్ నోడల్ అధికారి రమేష్ రెడ్డి, రామ మహేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ కె సీతారామా రావు, డిఇఓ గోవింద రాజులు, స్వీప్ నోడల్ ఆఫీసర్ రాంమోహన్, సెక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ పోరు

- చిన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : వనపర్తి కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు భగ్గుమంటున్నది. మొదటి నుండి చిన్నారెడ్డిపై అసమ్మతి సెగలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందుకు నిదర్శనం చిన్నన్నకు, యువజన కాంగ్రెస్ నాయకుల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా వాగ్వివాదం చేటు చేసుకుంటున్న సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. చోటా, బడా నాయకుల మధ్యసఖ్యత లేకపోవడమే ఇందుకు కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సమక్షంలో వనపర్తి శాసన సభ నియోజకవర్గ సమీక్షా స మావేశాన్ని బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి నియోజకవర్గంలో ఒం టెద్దు పోకడపోతున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కమిటీలను తన ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్నారని నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు, నాయకులు వాగ్వివాదానికి దిగారు. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులుగా ఉన్న తన మండలంలో సైతం యువజన సంఘం ఆధ్వరయలో ఏర్పాటు చేసిన కమిటీలో తనకి ఎలాంటి సమాచారం లేదని శివసేనా రెడ్డి ప్రశ్నించడంతో మొదలైన వాగ్వివాదం తీవ్ర స్థాయికి చేరింది. నాయకులు వారి సలహాలు, సూచనలు తెలియజేయాలంటూ నిర్వహిస్తు న్న సమయంలో చిన్నారెడ్డి నియోజకవర్గంలో ఒంటరిగా వెళ్తున్నారని, ఎ వ్వరినీ కలుపుకోవడం లేదని పలువురు నాయకులు చేసిన ఆరోపణలను ఖండిస్తూ చిన్నారెడ్డి వర్గీయులు జై చిన్నన్నా అంటూ తోపులాట జరిగింది. తామంటే తామంటూ బాహాబలికి దిగిన వారిని మాజీ ఎంపి మల్లు రవి సముదాయించి పంపిచి వేశారు. సమావేశం వాయిదా పడింది. వాగ్వివా దం కొనసాగుతున్న సమయంలో చిన్నారెడ్డి పల్లెత్తి మాట మాట్లాడకపోవ డంచర్చనీయాంశంగా మారింది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16 (మనం న్యూస్) : ప్రజా సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమంపై ఆయన 'మనం'తో బుధవారం మాట్లాడుతూ. పలు అంశాలను వివరించారు. 60ఏళ్లల్లో చేయలేని ప్రగతిని సిఎం కేసిఆర్ నాయకత్వంలో 9ఏళ్లల్లో సాధ్యమైందన్నారు. వారికి మన సహకారం ఉంటే మరింత ముందుకు వెళ్తారని తెలిపారు. దేశంలో ఏ ప్రభు త్వం చేయని విధంగా 20 రోజుల్లోనే సంక్షేమంపై 10 అంశాలపై సిఎం కేసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. గృహలక్ష్మి లబ్ధిదారులు 4 లక్షల మందికి రూ. 12 వేల కోట్లు, ఆర్టీసీ విలీనం లబ్దిదారులు 43,373, రేషన్ డీర్ల కమీషన్ లబ్ధిదారులు 17, 227 మందికి రూ. 139కోట్లు, రైతు రుణమాఫీ లబ్ధిదారులు 5.11లక్షల మందికి రూ. 600 కోట్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలు లబ్ధిదారులు 7.50కోట్ల మందికి రూ. 2,847కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. అలాగే విఆర్ఏల క్రమబద్ధీకరణ లబ్ధిదారులు 20, 555మం ది, పోడు పట్టాల లబ్ధిదారులు 1,51,635 మందికి 4,06,389 ఎకరాల పంపిణీ చేసినట్లు తెలిపారు. మెట్రో విస్తరణ పొడవు 310 కిలోమీటర్లకు రూ. 69.100కోట్లు, పాలమూరు ఎత్తిపోతల నుండి 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, సబ్బండ వర్గాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న సిఎం కేసిఆర్‌కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం అవకాశం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 16, (మనం న్యూస్) : మున్సిపాల్టీ పరిధిలో రిజిస్ట్రేషన్ గాకుండా నోటరీ కలిగిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిఓ ఎంఎస్ నెం. 84 ప్రకారం ఎవరైతే ప్లాటు కొనుగోలు చేసి వివిధ కారణాల వల్ల రిజిస్ట్రేషన్ గాకుండా నోటరీ కలిగిన వారికి ఈ జిఓ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసి రెగ్యులరైజ్ చేయాలన్నారు. నోటరీ కలిగి ఉండి 125 గజాల లోపు స్థలం ఉన్న వారి నుండి దరఖాస్తులు తీసుకొని ఎలాంటి స్టాంపు చార్జీలు లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. 125 గజాల స్థలం కంటే ఎక్కువ ఉంటే ప్రసుతం ఉన్న స్టాంప్ రేటు ప్రకారం స్టాంప్ చార్జీలు వసూలు చేసి అదనంగా రూ. 5లు జరిమానాతో రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా మీ సేవా ద్వారా తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# నార్తంప్టన్‌షైర్ జట్టుకు ఎదురుదెబ్బ..

## మిగతా మ్యాచ్‌లకు పృథ్వీ షా దూరం..!

వన్డే కప్లో నార్తంప్టన్షైర్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. దంచి కొడుతున్న ఓపెనర్, భారత స్టార్ క్రికెటర్ పృథ్వీ షా గాయ పడ్డాయడు. దాంతో ఈ స్టార్ బ్యాటర్ మిగతా మ్యాచ్లకు దూరం కాను న్నాడు. డుర్హం జట్టుతో జరిగిన మ్యాచ్లో ఫీల్డింగ్ చేస్తుండగా షా మోకాలికి గాయం అయింది. మొద ట్లో చిన్న గాయమే అనుకున్నారంతా. కానీ, స్కానిం గ్లు తీశాక అనుకున్నదానికంటే గాయం తీవ్రత ఎక్కువ ఉందని తెలిసింది.

దాంతో, భారత క్రికెట్ బోర్డు వైద్య బృందానికి పృథ్వీ షా ఈ విషయం తెలియ చేశాడు. లండన్లో ఉన్న స్పెషలిస్టు అతడికి ట్రీట్మెంట్ చేసే అవకాశం ఉంది. 'ఇది మాకు నిజంగా పెద్ద షాక్. అద్భుత ఆటతో పృథ్వీ మా క్ల ప్రభావం చూపాడు. ఒకవేళ అతడు మిగతా మ్యాచ్లకు దూరమైతే అది మాకు పెద్ద ఎదురుదెబ్బ' అని నార్తంప్టన్షైర్ హెడ్కోచ్ జాన్ సాడ్లర్ ఓ ప్రకటనలో తెలిపాడు.

ఐపీఎల్ 16వ సీజన్లో పేలవ ఫామ్తో షా విమర్శలపాలయ్యాడు. ఈ విధ్వంసక ఓపెనర్ భారీ స్కోర్లు చేయకపోవడం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బతీసింది. దాంతో, వెస్టిండీస్ పర్యటనకు సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు. మళ్లీ భారత జట్టులోకి రావాలంటే మళ్లీ పరుగులు సాధించడం ఒక్కటే మార్గమని షా అనుకున్నాడు. ఇంగ్లండ్లో జరుగుతున్న వన్డే కప్తో మళ్లీ టచ్లోకి వచ్చాడు. సొమర్సెట్పై డబుల్ సెంచరీ (244), డుర్హం జట్టుపై సెంచరీ(125 నాటౌట్)తో చెలరేగాడు.



# వరల్డ్ కప్ జట్టులో వికెట్ కీపర్ ఎవరు..?

## ఈ ఇద్దరి మధ్యే గట్టి పోటీ..!



సొంతగడ్డపై జరుగనున్న వరల్డ్ కప్‌లో భారత జట్టు ఫేవరెట్గా బరిలోకి దిగనుంది. టోర్నీకి రెండు నెలల కంటే తక్కువ సమయం ఉండడంతో జట్టు కూర్పుపై మేనేజ్మెంట్ మల్లగుల్లాలు పడుతోంది. ఆసియా కప్‌తో వరల్ కప్ జట్టుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రెగ్యులర్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇంకా ఫిట్నెస్ సాధించ లేదు. దాంతో, అతడి స్థానం కోసం యువ ఓపెనర్ ఇషాన్ కిషన్, సంజూ శాంసన్ మధ్య పోటీ నెలకొంది. అంతే కాదు ప్రస్తుతం ఎన్సీఏలో కోలుకుంటున్న కేఎల్ రాహుల్ ఫిట్నెస్ సాధిస్తే వీళ్లలో ఒకరు మాత్రమే సెలెక్ట్ అయ్యే అవకాశం ఉంది. అయితే.. విండీస్ సిరీస్లో అదరగొట్టిన ఇషాన్ను తీసుకుంటారా? అనుభవజ్ఞుడైన సంజూకి చోటిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.

### రికార్డులు చూస్తే..

ఇషాన్ కిషన్, శాంసన్ ఇద్దరూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేయగల ఆటగాళ్లు. ధనాధన్ బ్యాటింగ్‌తో పాటు అవలీలగా బంతిని స్టాండ్స్‌కి పంపడంలో సిద్ధహస్తులు. ఇద్దరి వన్డే రికార్డులు తిరగేస్తే.. ఇప్పటి వరకు ఇషాన్ కిషన్ 16వ వన్డేలు ఆడాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ 46.26 సగటుతో 694 పరుగులు చేశాడు. అంతేకాదు ఏడాది కింద డిసెంబర్లో బంగ్లాదేశ్పై డబుల్ సెంచరీ(213) కొట్టాడు. మరో వైపు 13 వన్డేలు ఆడిన శాంసన్ 55.71 సగటుతో 390 రన్స్ బాదాడంతే.నిరుడు కారు యాక్సిడెంట్లో గాయపడడంతో భారత జట్టుకు వికెట్ కీపర్ సమస్య ఎదురైంది. టెస్టుల్లో అతడి స్థానంలో వచ్చిన శ్రీకర్ భరత్ పర్వాలేదనిపించాడు. అయితే.. పంత్లా ధాటిగా ఆడలేకపోయాడు. దాంతో, వరల్ కప్లో పరుగులు సాధించగల వికెట్ కీపర్ కోసం సెలెక్టర్లు చూస్తున్నారు. గతంలో 5వ స్థానంలో రాణించిన రాహుల్కు వికెట్ కీపర్గా అనుభవం ఉంది. దాంతో, అతడు జట్టులో ఉండడం ఖాయం అనిపిస్తోంది.అయితే. ఈ మధ్యే ముగిసిన విండీస్ సిరీస్‌లో ఇషాన్ కిషన్ దంచి కొట్టాడు. రెండు టెస్టులో హాఫ్ సెంచరీ బాదిన అతను వన్డేల్లోనూ హ్యాట్రిక్ ఫిఫ్టీలతో ఆకట్టుకున్నాడు. మరోవైపు రెండేళ్ల తర్వాత వన్డే జట్టులోకి వచ్చిన శాంసన్ రెండో వన్డేలో 9 పరుగులతో విఫలమయ్యాడు. కీలకమైన ఆఖరి వన్డేలో అర్ధ శతకంతో మెరిశాడు. ఆ తర్వాత ఐదు టీ20 సిరీస్లో సంజూ తీవ్రంగా నిరాశ పరిచాడు. దాంతో, ప్రపంచ కప్ జట్టుకి ఎంపికయ్యే అవకాశాన్ని చేజార్చుకున్నా డంటూ మాజీలు అతడిని విమర్శిస్తున్నారు.

# మైదానంలోకి దిగిన రిషబ్..

## సిక్సర్లు, ఫోర్లతో చెలరేగిన పంత్..!

క్రికెట్ అభిమానులకు శుభవార్త. స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ రిషబ్ పంత్ బ్యాట్ పట్టి మైదానంలోకి దిగాడు. గతేడాది చివరలో జరిగిన కారు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. ఇటీవల బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించగా.. ప్రస్తుతం పంత్ బ్యాటింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. పంత్ మైదానంలో చాలాసేపు క్రీజులో నిలబడి సాధన చేశాడు. పంత్ బ్యాటింగ్కు దిగడాన్ని చూసిన ఫ్యాన్స్ సందడి చేశారు.బ్యాటింగ్ అనంతరం వికెట్ కీపింగ్ ప్రాక్టీస్లో పాల్గొన్నాడు. లోకల్ మ్యాచ్లో చాలాసేపు క్రీజులో నిలబడి ఫోర్లు, సిక్సర్లు బాది అభిమానులను అలరించాడు. రోడ్డు ప్రమాదం తర్వాత కాలికి శస్త్ర చికిత్స చేసుకున్న రిషబ్ పంత్.. మూడు నెలలు మంచానికే పరిమితమయ్యాడు. ఇటీవల కోలుకున్న రిషబ్ పంత్.. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ రిహాబిలిటేషన్లో ఉన్నాడు. ఇక వచ్చే ఏడాది ఇంగ్లండ్తో జరిగే టెస్టు సిరీస్కు పూర్తిగా కోలుకొని జాతీయ జట్టులోకి వస్తాడని బీసీసీఐ భావిస్తున్నది.

# అగ్రస్థానం నిలబెట్టుకున్న సూర్య..

## రెండో ర్యాంక్‌లో హార్దిక్ పాండ్యా

భారత స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. అఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ బౌలింగ్ ర్యాంకింగ్స్లో నంబర్ 1గా నిలిచాడు. టీ20 ఆల్రౌండర్లలో బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబుల్ హసన్ టాప్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. టీమిండియా పొట్టి ఫార్మాట్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆల్రౌండర్ల జాబితాలో రెండో ర్యాంక్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ప్రకటించింది. వెస్టిండీస్‌పై ఐదు టీ20ల సిరీస్లో దంచి కొట్టిన సూర్య 907 పాయింట్లతో టాప్లో ఉన్నాడు. పాక్ ఓపెనర్ మహమ్మద్ రిజ్వాన్ రెండో స్థానం దక్కించుకున్నాడు. బాబర్ ఆజాం మూడు, ఎయిడెన్ మరక్రం నాలుగు, రీలే రస్సో ఐదో స్థానంలో కొనసాగుతున్నారు.

భారత క్రికెటర్లలో విరాట్ కోహ్లీ 17వ స్థానం, రోహిత్ శర్మ 34వ ప్లేస్లో ఉన్నారు. విండీస్ సిరీస్లో అద్భుతంగా రాణించిన తిలక్ వర్మ 46వ స్థానంలో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్లో ఒక్క భారత క్రికెటర్ కూడా టాప్ 10లో చోటు దక్కించుకో లేకపోయాడు.

**టాప్ –5 బౌలర్లు** : రషీద్ ఖాన్, జోష్ హేజిల్ వుడ్(ఆస్ట్రేలియా), వనిందు హసరంగ(శ్రీలంక), మహీశ్ థీక్షణ(శ్రీలంక), ఆదిల్ రషీద్(ఇంగ్లండ్)లు టాప్ 5 ర్యాంకు దక్కించుకున్నారు.

టాప్ - 5 ఆల్రౌండర్లు : షకిబుల్ హసన్ (బంగ్లాదేశ్), హార్దిక్ పాండ్యా(భారత్), మహమ్మద్ నబీ(అఫ్గనిస్థాన్), షాదాబ్ ఖాన్ (పాకిస్థాన్), వనిందు హసరంగ(శ్రీలంక).



# భైరాగా సైఫ్ అలీఖాన్..

నందమూరి అభిమానులు ప్రస్తుతం జపిస్తున్న మంత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై జనాల్లో మాములు అంచనాలు లేవు. ఆ మధ్య విడుదలైన ఫస్టుక్ పోస్టర్ నుంచి ఇటీవలే రిలీజైన స్పెషల్ గ్లింప్స్ వరకూ ప్రతీది అంత కంతకూ అంచనాలు పెంచుతూనే వస్తున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ను టార్గెట్ పెట్టుకున్న దేవర.. అదే స్పీడ్తో శరవేగంగా షూటింగ్ ఫినీష్ చేసుకుంటూ వెళ్తుంది. సొరచేపతో ఫైట్, డ్యూయల్ రోల్, అత్త పాత్రలో రమ్యకృష్ణ ఇలా రోజుకొక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉన్నాయి. వాటిలో నిజమెంతుందో తెలియదు కానీ.. అవి మాత్రం తారక్ అభిమానుల్లో ఎక్కడలేని హైప్ తీసుకొస్తున్నాయి.ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి సైఫ్ అలీఖాన్ లుక్కు చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. సైఫ్ బర్త్డే సందర్భంగా రిలీజైన పోస్టర్ వీర లెవల్లో ఉంది. ఈ సినిమాలో సైఫ్ భైరాగా కనిపించనున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రధానంగా సముద్రం బ్యాక్డ్రాప్లో రూపొందనుందట. ఈ సినిమాలో తారక్కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తుంది. ఇక ఆచార్యతో కోలుకోలేని దెబ్బతిన్న కొరటాల శివ దేవరతో ఎలాగైనా గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వాలని కసితో ఉన్నాడు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించబోతున్న ఈ సినిమాను యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆరట్స్ బ్యానర్లు సంయుక్తంగా




నిర్మిస్తున్నాయి.

# మెగాస్టార్‌తో మురుగదాస్ మరోసారి?

మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కించిన చిత్రం భోళా శంకర్ కోసం అందరికీ తెలిసిందే. అయితే ఇది రీమేక్ కావడంతో అనుకోని రీతి స్పందనను అందుకోగా ఇక ఈ చిత్రం తర్వాత అయితే మెగాస్టార్ నుంచి స్ట్రైట్ చిత్రాలు వస్తున్నాయని ఆల్ మోస్ట్ కన్ఫామ్ అయ్యింది. ఇక ఈ లైనప్‌లో మరో క్రేజీ బజ్ ఇప్పుడు వినిపిస్తుంది. ఇప్పటికే మెగాస్టార్‌తో పవర్ ఫుల్ ఎమోషనల్ డ్రామా స్టాలిన్ చిత్రం చేసిన కోలీవుడ్ స్టార్ దర్శకుడు ఏ ఆర్ మురగదాస్‌తో మరోసారి వర్క్ చేసే ఛాన్స్ ఉన్నట్టుగా ఫ్రెష్ రూమర్స్ స్టార్ట్ అయ్యాయి. మరి ఇందులో ఇంకా ఎంతమేర నిజం ఉంది అనేది తెలియాల్సి. ప్రస్తుతం అయితే మురుగదాస్ కోలీవుడ్ దర్బార్ తర్వాత లాంగ్ గ్యాప్ అనంతరం కొత్త సినిమా అయితే చేయనున్నాడు. మరి ఈ క్రేజీ కాంబినేషన్ రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

# మట్కాపై లేటెస్ట్ అప్‌డేట్

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా ఇప్పుడు పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లు చేస్తుండగా వీటిలో రీసెంట్ గా అయితే టాలెంటెడ్ దర్శకుడు పలాస ఫేమ్ కరుణ కుమార్ తో అనౌన్స్ చేసిన చిత్రం మట్కా కూడా ఒకటి. మరి ఈ చిత్రం పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా అనౌన్స్ చేయగా ఈ చిత్రంలో అయితే బాలీవుడ్ స్టార్ బ్యూటీ నోరా ఫతేహి కూడా నటిస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.అయితే లేటెస్ట్ గా నోరా పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇప్పుడు బయటకి వచ్చింది. దీని ప్రకారం నోరా ఫతేహి లేటెస్ట్ గా హైదరాబాద్ లో ల్యాండ్ అయ్యినట్టు తెలుస్తుంది. మరి ఇక్కడ ఈ చిత్రంలో తన లుక్ టెస్ట్ కోసం ఆమె వచ్చిందట. దీనితో ఈ న్యూస్ ఇప్పుడు బయటకి వచ్చింది. ఇక ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుండగా జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తుండగా వైరా క్రియేషన్స్ వారు అయితే నిర్మాణం వహిస్తున్నారు.



## మనీలాండరింగ్ కేసులో జాక్వెలిన్‌కు

# భారీ ఊరట

బాలీవుడ్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు ఢిల్లీ కోర్టు లో భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జాక్వెలిన్ ఎలాంటి ముందస్తు అనుమతి అవసరం లేకుండానే తన పని నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఢిల్లీ పాటియాలా హౌస్ కోర్టు ఆమె బెయిల్ షరతులను సవరించాలని నిర్ణయించింది. రూ.200కోట్ల కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ చంద్రశేఖర్‌తో జాక్వెలిన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిందితురాలిగా పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమెకు గతేడాది నవంబర్‌లో కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని కోర్టు పేర్కొంది. విదేశాలకు వెళ్లడానికి మూడు రోజుల ముందు ఈడీకి సమాచారం ఇవ్వాలని పేర్కొంది. తన పర్యటనకు సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని ఆదేశించింది. అందులో ఆమె వెళ్లే దేశం, బస చేసే ప్రదేశం, సంప్రదింపు నంబర్, ఎన్నిరోజు లు అక్కడ ఉంటారు..? వంటి ఇతర వివరాలను ముందుగానే కోర్టు కు సమర్పించాలని తీర్పునిచ్చింది. అయితే, తాను నటిని కావడంతో షూటింగ్ నిమిత్తం తరచూ విదేశాలకు వెళ్లాల్సి వస్తోందని జాక్వెలిన్ కోర్టుకు విన్నవించింది. కొన్నిసార్లు తక్కువ సమయంలోనే విదేశాలకు వెళ్లేందుకు ఒప్పుకోవాల్సి వస్తోందని, లేదంటే వృత్తిపరమైన అవకాశాలను కోల్పోతానని తెలియజేసింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన మినహాయింపులను జాక్వెలిన్ దుర్వినియోగం చేయలేదని గుర్తించింది. ఈమేరకు ఆమె బెయిల్ షరతుల్లో మార్పులు చేయాలని నిర్ణయించింది.

మనం సినిమా manamcinema



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.